01ATP29_01ATP29.qxd 29-05-2025 PM 11:31 Page 1




అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

శుక్రవారం 30 మే 2025 | పేజీలు : 04




మారు వేషంలో ఆస్పత్రి తనిఖీకి వచ్చిన జిల్లా కలెక్టర్

## ప్రభుత్వాసుపత్రిలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు

- ఒకే ఒక్కడు సినిమా తరహాలో మారువేషంలో తనిఖీలు నిర్వహించిన జిల్లా కలెక్టర్
- సామాన్యుడిలా మెడలో టవల్, ముఖానికి మాస్కు ధరించి వైద్య సేవలపై ఆరా

**గుంతకల్లు, మే 29 ప్రభాతవార్త**

జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ గుంతకల్లు పట్టణంలోని ప్రభుత్వాసుపత్రిలో బుధవారం రాత్రి 11.30 గంటల సమయంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.

ఒకే ఒక్కడు సినిమా తరహాలో మారువేషంలో వచ్చి ఆసుపత్రిలో కలియ తిరిగారు. మెడలో టవల్ వేసుకుని, ముఖానికి మాస్కు ధరించి చెప్పులు, అంగరక్షకులు కూడా లేకుండా ఆసుపత్రిలో కలియ తిరుగుతూ రోగులకు అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. ఓ ప్రైవేట్ ఫంక్షన్‌కు వెళ్లి తిరిగి వెళుతూ వాహనాలను, సిబ్బందిని దూరంగా వుంచి ఒక్కడే ఆసుపత్రిలోనికి వెళ్లి రోగుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

ఈ సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఘటన సోషల్ మీడియాలో వైరల్ అవుతుండడంతో చర్చనీయాంశంగా మారింది. దీంతో ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు.

## అనంతపురం జిల్లాకు 50,592 క్వింటాళ్ల సబ్సిడీ వేరుశనగ మంజూరు



జిల్లా వ్యవసాయ అధికారిని యు. ఉమామహేశ్వరమ్మ

**అనంతపురం వ్యవసాయం మే 29 ప్రభాతవార్త,**

అనంతపురం జిల్లాలోని రైతన్నలకు ఖరీఫ్ సీజన్ కు సంబంధించి ప్రభుత్వం సబ్సిడీపై వేరుశెనగ అందించేందుకు సిద్ధంగా ఉందని జిల్లా వ్యవసాయ అధికారిని యు. ఉమామహేశ్వరమ్మ శుక్రవారం పేర్కొన్నారు. అనంతపురం జిల్లాకు 50వేల 592 క్వింటాళ్ల సబ్సిడీ వేరుశనగ మంజూరు అయిందని ఆమె వివరించారు. సబ్సిడీపై వేరు శనగ అవసరమైన రైతన్నలు శుక్రవారం నుండి రైతు సేవా కేంద్రాల్లో రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని తెలియజేశారు. టి సి జి ఎస్ 1694 రకం అలాగే 6 రకం 30 కేజీల బస్తా ఒక్కొక్కదానికి పూర్తి ధర 2,790, కాగా సబ్సిడీ 1116 ,పోను రైతు వాటాగారూ .1674 చెల్లించాల్సి ఉంటుందని ఆమె వివరించారు. అలాగే రెండు బస్తాలు లేదా 60 కేజీల పూర్తి ధర రూ .5580 రూపాయలు కాగా అందులో 2332 రూపాయలు సబ్సిడీ పోను, రైతు వాటాగా 3348 రూపాయలు చెల్లించాల్సి ఉంటుందన్నారు. అలాగే మూడు బస్తాలు లేదా 90 కేజీలకు గాను పూర్తి ధర 8370 కాగా 3348 రూపాయలు సబ్సిడీ పోను రైతు వాటాగా ,రూ .5022 చెల్లించాల్సి ఉంటుందని అన్నారు. అలాగే కదిరి లేపాక్షి 1812 రకం పూర్తి ధర 60 కేజీలు లేదా రెండు బస్తాలుగాను పూర్తి ధర 4920 రూపాయలు అందులో సబ్సిడీ 1968 పోను రైతు వాటాగా 2952 రైతు చెల్లించాల్సి ఉంటుందన్నారు. అలాగే మూడు బస్తాలు లేదా 90 కేజీలకు గాను పూర్తి ధర 7380 రూపాయలు కాగా 2952 సబ్సిడీ పోను ..రూ 4428 రూపాయలు రైతు వాటాగా చెల్లించాల్సి ఉంటుందని వివరించారు.

# తెలుగుతమ్ముళ్లలో ఉత్సాహాన్ని నింపిన మహానాడు

- ముగిసిన మూడు రోజుల పండగ - చంద్రబాబు, లోకేష్‌ను కలుసుకునేందుకు తహతహ







**అనంతపురం, మే 29 ప్రభాతవార్త బ్యూరో**

వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సొంత జిల్లా అయిన కడపలో మూడు రోజులు పాటు జరిగిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మహానాడు కార్యక్రమం గురువారం ముగిసింది. ఒక పండగలా సాగిన ఈ మహానాడు కార్యక్రమం తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తల్లో ఉత్సాహం నింపింది. ఈ మూడు రోజుల్లో అవకాశం దొరికిన సమయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, యువనేత మంత్రి నారా లోకేష్ ని కలుసుకునేందుకు ప్రజాప్రతినితోపాటు టిడిపి నాయకులు, క్రియాశీలక కార్యకర్తలు సర్వశక్తులు వడ్డారు.. ఉమ్మడి అనంతపురం జిల్లా నుంచి వేల సంఖ్యలో నాయకులు కార్యకర్తలు తరలి వెళ్లారు. గురువారం రోజు మహానాడు లో బహిరంగ సభ ఉండడంతో ప్రతి నియోజకవర్గంలో నుంచి వేల సంఖ్యలో ప్రత్యేక వాహనాల్లో కార్యకర్తలు, అభిమానులు తరలి వెళ్లారు. కొందరు ఎమ్మెల్యేలు భారీ ఎత్తున జన సమీకరణకు ప్రత్యేక బస్సులను, జీపులు, కారులను ఏర్పాటు చేశారు.. మహానాడు కార్యక్రమంలో మంత్రి పయ్యావుల కేశవ్, సబిత, టిడిపి ఎమ్మెల్యేలు కాల్వ శ్రీనివాసులు, ఎమ్మెస్ రాజు తదితరులకు మాట్లాడే అవకాశం వచ్చింది. మహానాడు కార్యక్రమంలో టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ ప్రసంగాలు స్ఫూర్తిదాయకంగా ఉన్నాయని, కార్యకర్తలకు నాయకులకు దిశా నిర్దేశం చేసినట్లు ఉన్నాయని పలువురు టిడిపి నేతలు అభిప్రాయపడుతున్నారు. మహానాడులో నేతల ప్రసంగాలు కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపాయని అభిప్రాయపడ్డారు. మహానాడు కార్యక్రమంలో భాగంగా గురువారం సాయంత్రం సభ ముగిసిన తర్వాత కార్యకర్తలు నాయకులు ఇళ్లకు చేరుకున్నారు.




## ఆయుష్మాన్ భారత్ యోజన జిల్లాలో పటిష్టంగా అమలు చేయాలి 4 >>

## పసుపు పండుగకు కదిలిన దగ్గుపాటి సైన్యం 4 >>

## రైతులు వినూత్నంగా ఆలోచించి వ్యవసాయంలో సాంకేతికను అందిపుచ్చుకోవాలి జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

## ప్లాస్టిక్ అమ్మకపు దుకాణాలపై దాడులు 4 >>


## ప్రజలంతా ఆరోగ్యంగా ఉండాలి

- నగర పాలక సంస్థ కార్యాలయం వద్ద యోగాంధ్ర కార్యక్రమం నిర్వహణ





యోగా చేస్తున్న కమిషనర్, అధికారులు, పాల్గొన్న నగర ప్రజలు





**అనంతపురం, మే 29, ప్రభాతవార్త**

అనంతపురం నగర పాలక సంస్థ కార్యాలయం ముందు అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ కమిషనర్ బాలస్వామి, డ్వామా పిడి సలీం భాష, డి.ఎం.హెచ్.ఓ డా.ఈబి.దేవి, నగరపాలక సంస్థ ఎస్ఈ చంద్రశేఖర్, ఆయుష్ అధికారులు డా.రామ్ కుమార్, డా.భాస్కర్, యోగా గురువులు కృష్ణవేణి, దివాకర్, గురు రాజా, డిప్యూటీ హెచ్ఈఓ గంగాధర, ఆయా శాఖల అధికారులు, నగరపాలక సంస్థ సిబ్బంది, ప్రజలు పాల్గొని యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా నగరపాలక సంస్థ కమిషనర్ మాట్లాడుతూ నగర ప్రజలు అందరూ యోగాంధ్ర కార్యక్రమాల్లో భాగస్వాములై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలని యోగా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. ప్రజలందరూ శరీరాన్ని ఫిట్నెస్ గా ఉంచుకోవాలని, శరీరం ఫిట్నెస్ గా ఉంటే ఎంతటి రోగాలనైనా మన శరీరం తట్టుకుంటుందని, మనమందరం ఆరోగ్యంగా ఉండి మన కుటుంబాన్ని పోషించుకోగల మనో ధైర్యం, సంకల్పం ఇలాంటి యోగాతోనే సాధ్యమవుతుందన్నారు. ప్రజలందరూ తప్పనిసరిగా ఉదయం అరగంటసేపు మన శరీరాన్ని యోగ వైపు మరలించాలన్నారు. నగరాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకోసం, ప్రజలందరి కోసం తమ ప్రాణాలు త్యాగాలు చేయడానికి సంసిద్ధంగా నగరపాలక సంస్థ అధికారులు, పారిశుధ్య మరియు ఇంజనీరింగ్ సెక్షన్ కార్మికులు ఎల్లవేళలా ఉంటామన్నారు. యోగాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించడం పట్ల దేశ ప్రధాని నరేంద్ర మోడీకి, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి, విద్యాశాఖ మంత్రివర్యులు నారా లోకేష్ కి, అలాగే ఈ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ఆదేశాలు ఇచ్చిన జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివేకానంద యోగ అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి, ఆర్ట్స్ కాలేజ్ వివేకానంద యోగా సెంటర్ యోగ గురువు వై.ఆంజనేయులు పాల్గొన్నారు.

## కడపలో జరిగిన మహానాడు చరిత్రలో నిలిచిపోతుంది

- ఎమ్మెల్యే పరిటాల సునీత
- దేవుని గడప, ఒంటిమిట్ట క్షేత్రాల్లో ప్రత్యేక పూజలు
- దర్శనం చేసుకున్న ఎమ్మెల్యే పరిటాల సునీత



దర్శనం చేసుకున్న పలువురు ఎమ్మెల్యే పరిటాల సునీత, తదితర ఎమ్మెల్యేలు

**అనంతపురం, మే 29 ప్రభాతవార్త బ్యూరో**

కడపలో జరిగిన మహానాడు.. రాజకీయ చరిత్రలో ఎప్పటికీ నిలిచిపోతుందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్ అన్నారు. మహానాడులో భాగంగా చివరి రోజు జరిగిన బహిరంగసభలో వారు పాల్గొన్నారు. ముందుగా గురువారం రోజు.. ప్రాచీన హిందూ దేవాలయమైన ఒంటిమిట్ట కోదండ రామాలయ క్షేత్రాన్ని ఎమ్మెల్యే సునీత మాజీ మంత్రి, తన స్నేహితురాలైన పీతల సుజాతతో కలిసి సందర్శించుకున్నారు. ఏకశిలలో మూలమూర్తులుగా కొలువైవున్న కోదండరాముడు, సీతాదేవి, లక్ష్మణస్వామి వార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆ తర్వాత దేవుని గడపలో కొలువైవున్న శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని కూడా దర్శించుకున్నారు. ఆలయ నిర్వాహాకులు, పండితులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవుని గడప" అంటే "వేంకటేశ్వర స్వామి ప్రవేశ ద్వారం". కడప అనే పేరు గడప అనే పదం నుండి వచ్చిందని అర్చకులు వివరించారు. విజయనగర నిర్మాణ శైలికి ఉదాహరణగా నిలుస్తున్న శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర ఆలయాన్ని దర్శించుకోవడం చాలా ఆనందంగా ఉందని ఎమ్మెల్యే సునీత అన్నారు. ఆ తర్వాత మధ్యాహ్నం జరిగిన బహిరంగసభలో ఎమ్మెల్యే సునీత, ధర్మవరం టీడీపీ ఇన్ ఛార్జి శ్రీరామ్ పాల్గొన్నారు. పార్టీ ఆవిర్భావం తర్వాత కడపలో మహానాడు జరగడం ఇదే తొలి సారి.. కచ్చితంగా ఇది చరిత్రలో నిలిచిపోయేలా జరిగిందన్నారు. దీనికి కారణం జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అన్నారు. ఈ మహానాడులో ఇది నా తెలుగు కుటుంబం పేరుతో ఆరు శాసనాలను తీసుకొచ్చారని.. రాష్ట్ర భవిష్యత్ కు ఇది ఎంతగానో దోహదపడుతుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ ప్రసంగాలు కార్యకర్తలకు స్ఫూర్తిగా నిలిచాయని సునీత, శ్రీరామ్ అన్నారు.

## భూముల కొనుగోలు పేరుతో రూ.12.5 కోట్లకు టోకరా

విదేశీయుడిని మోసగించిన వ్యక్తి అరెస్ట్ : డిఎస్పి విజయ్ కుమార్

**శ్రీ సత్యసాయి జిల్లా, మే 29, ప్రభాతవార్త ప్రతినిధి:**



వివరాలు వెల్లడిస్తున్న డి.ఎస్.పి విజయ్ కుమార్

భూముల కొనుగోలు ద్వారా రియల్ ఎస్టేట్ వ్యాపారంలో అధిక లాభాలు ఆర్జించవచ్చని ఓ విదేశీయుడిని నమ్మించి భూములు కొనుగోలు పేరుతో అతని నుండి 12.5 కోట్లు తీసుకొని మోసగించిన కేసులో రత్నాకరం సత్యనారాయణ రాజు అనే ముద్దాయిని అరెస్టు చేసి రిమాండుకు తరలించినట్లు పుట్టపర్తి డిఎస్పి విజయ్ కుమార్ వెల్లడించారు. గురువారం డీఎస్పీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో కేసు వివరాలు డిఎస్పి విజయకుమార్ తెలియజేశారు. జిల్లా ఎస్పీ వి రత్న ఆదేశాల మేరకు పుట్టపర్తి అర్బన్ పోలీస్ స్టేషన్ పరిధిలో మోసపూరిత కేసుకు సంబంధించి ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ సమీపంలోని ఉజ్వల ఫౌండేషన్ వద్ద సాయంత్రము 06.30 గంటలకు ముద్దాయిని అరెస్టు చేయడం జరిగిందన్నారు. కేసు పూర్వాపరాలు పరిశీలిస్తే 22.05.2025 వ తేదిన ఫిర్యాది ఆర్విన్ ఫ్రాన్సిస్ మహేంద్రకర్ అను విదేశీయుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు క్రైమ్ నెంబర్ 60/2025 అండర్ సెక్షన్ 316(5), 318(4) పుట్టపర్తి అర్బన్ పోలీస్ స్టేషన్ నందు బిఎన్ఎస్ యాక్ట్ క్రింద కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. రత్నాకరం సత్యనారాయణ రాజు అనే ముద్దాయి అమెరికాకు చెందిన ఆర్విన్ ఫ్రాన్సిస్ మహేంద్ర కార్ అను విదేశీయునితో పరిచయము పెంచుకొని అతన్ని పూర్తి గా నమ్మించి విదేసీయుని నుంచి సుమారు 12.5 కోట్ల రూపాయలు అర్విన్ నుంచి బ్యాంకు లావాదేవీల ద్వార తీసుకొని సదరు మొత్తమును ఉపయోగించి ముద్దాయి అయిన సత్యనారాయణ తన స్వంత పేరుమీద ప్లాట్లు, భూములను తీసుకున్నాడన్నారు. అయితే విదేశీయుడు ఆర్విన్ తాను అకౌంట్ ద్వార ఇచ్చిన 8 కోట్లు మరియు అ డబ్బుతో కొన్న ఆస్తుల గురించి అడుగగా, సదరు సత్యనారాయణ రాజు నీకు ఏమి సంబందము, నువ్వు నాకు ఏమి ఇవ్వలేదు అని మోసము చేసినట్లు తెలిసిందన్నారు. అదేవిధంగా సదరు సత్యనారాయణ రాజు తన విలాసాల కొరకు అనగా క్రికెట్ బెట్టింగ్ ఆడటానికి ఆర్విన్ వద్ద రెండున్నర కోట్ల రూపాయలు మరియు షేర్ మార్కెట్లో పెట్టడానికి రెండు కోట్ల రూపాయలు తీసుకొని సదరు ఆర్విన్ మోసం చేయడం జరిగింది తానుకొన్న స్థలాలు భూములతో పాటు విలాసాలకు తీసుకున్న వాటి మొత్తం విలువ సుమారు 12.5 కోట్లు అయినట్లు తెలియజేశారు. దీంతో ముద్దాయిని ఈనెల 28వ తేదీ అదుపులోకి తీసుకొని గురువారం రిమాండ్ కు తరలించినట్లు తెలియజేశారు. ఎస్పీ ఆదేశాలతో ముద్దాయిని పట్టుకోవడములో చాకచక్యంగా వ్యవహరించిన పుట్టపర్తి అర్బన్ పోలీస్ స్టేషన్ సిబ్బందిని ఆయన ప్రత్యేకంగా అభినందించారు.

## ఆర్టీసీ బస్టాండుకు గ్రహణం

- త్రాగునీరు, మరుగుదొడ్లు లేక ప్రయాణికులు నానా అవస్థలు
- శిథిలావస్థకు చేరుకుంటున్న కంబదూరు ఆర్టీసీ బస్టాండ్
- భవనం నుంచి ఊడుతున్న పెచ్చులు
- సౌకర్యాలు లేక రాత్రి సమయంలో పెట్రోల్ బంకుల వద్ద బస చేస్తున్న ఆర్టీసీ డ్రైవర్లు
- ఎమ్మెల్యే స్పందించాలని కోరుతున్న ప్రయాణికులు





**కంబదూరు, మే 29, ప్రభాతవార్త**

ప్రభుత్వ పాలకులు,అధికారులు నిర్లక్ష్యంతో కంబదూరు ఆర్టీసీ బస్టాండుకు గ్రహణం పట్టింది. గత పది సంవత్సరాల నుంచి బస్టాండులో త్రాగునీరు, మరుగుదొడ్లు సౌకర్యాలు సరిగా లేక ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఒకవైపు బస్టాండు భవనం పూర్తిగా శిథిలావస్థకు చేరుకోవడంతో పైనుంచి పెచ్చులు ఊడి పడుతున్నాయి. దీంతో ప్రయాణికులు బస్టాండు లోపలికి వెళ్లాలంటేనే భయాందోళనకు గురవుతున్నారు. సమస్యలు తీవ్రస్థాయిలో తాండవిస్తున్నప్పటికీ పట్టించుకునే నాథుడే కరువయ్యారని ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని 42 గ్రామాల నుంచి బెంగళూరు ,ఇతర పట్టణాలకు వెళ్లేందుకు కంబదూరు ఆర్టీసీ బస్టాండు ప్రధాని కూడలి కావడంతో పెద్ద సంఖ్యలో ప్రయాణికులు రాకపోకలు సాగిస్తూ ఉంటారు. ఇంతటి ప్రాధాన్యత కలిగిన బస్టాండుకు కనీస సౌకర్యాలైన త్రాగునీరు, మరుగుదొడ్ల సౌకర్యం లేకపోవడంతో అధికారులపై ప్రయాణికులు మండిపడుతున్నారు. ప్రయాణికులు ఆరుబయటే మూత్ర విసర్జన చేస్తుండటంతో ఆర్టీసీ అధికారులపై ప్రజలు విమర్శలు గుప్పిస్తున్నారు. ఇక్కడ విద్యుత్ సరఫరా కూడా అంతంత మాత్రమే ఉండడంతో బస్టాండు అంధకారంలో ఉండవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. రాత్రి సమయంలో ప్రయాణికులు అక్కడికి వెళ్లాలంటే ఆందోళన చెందుతున్నారు. రాత్రిపూట బస్టాండ్ వద్ద ఉండవలసిన బస్సులు కూడా సరైన సౌకర్యాలు లేకపోవడంతో పెట్రోల్ బంకుల వద్ద ఆర్టీసీ డ్రైవర్లు బస చేస్తుండటం గమనార్హం. బస్టాండు లోపల కంప చెట్లు పెరిగి అపరిశుభ్రత నెలకొనడంతో పాటు కళాహీనంగా తయారయింది. కొంతకాలంగా బస్సులు ఆర్టీసీ బస్టాండ్ వద్దకు వచ్చి పోతుండేవి ఇప్పుడు నేరుగా బస్సుకు వెళ్ళిపోతు ఉండడంతో ప్రయాణికులు అసౌకర్యానికి లోనవుతున్నారు. ఆర్టీసి బస్టాండ్ నిర్వహణ గాలికి వదిలేయడంతో పట్టించుకోనే వారే కరువయ్యారని ప్రయాణికులు వాపోతున్నారు . ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే, ఆర్టీసీ అధికారులు స్పందించి కంబదూరు ఆర్టీసీ బస్టాండు లో సౌకర్యాలు మెరుగు పట్టడంతో పాటు రూపురేఖలు మార్చాలని ప్రజలు ,ప్రయాణికులు కోరుకుంటున్నారు.



పెచ్చులు ఊడిపోయిన బస్టాండు పైకప్పు భాగం

## హెచ్.ఐ.వి ఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమం

కళ్యాణదుర్గం రూరల్ మే 29 ప్రభాతవార్త



పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద హెచ్ఐవి ఎయిడ్స్ నియంత్రణ అవగాహన కల్పిస్తున్న దృశ్యం

కళ్యాణదుర్గం పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ నందు గురువారం రోజున ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశముల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ,జిల్లా ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో జంగం శ్రీనివాసులు కళా బృందం వారి చేత వీధి నాటకముల ద్వారా హెచ్.ఐ.వి/ఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమములో భాగముగా వీదినాటకముద్వారా హెచ్.ఐ.వి/ ఎయిడ్స్ వ్యాధి ఎలావస్తుంది, ఎలావ్యాపించదు, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ రాకుం



వేషధారణ ద్వారా హెచ్ఐవి ఎయిడ్స్ నియంత్రణ ప్రజలకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

డా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత చిన్న చూపు లేకుండా ఎలాగా సమాజములో కలసి జీవించాలి, హెచ్.ఐ.వి ఎయిడ్స్ క్షయ వ్యాధి సంబందం గూర్చి, సుఖ వ్యాధులు మరియు చికిత్స గూర్చి,కండోమ్ యొక్క ఉపయోగము గూర్చి, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ ఏక్ట్ 2017 గూర్చి, టోల్ ఫ్రీ నంబర్ 1097 గురించి ప్రజలకు జంగం శ్రీనివాసులు కళా బృందం వారు చక్కగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమములో డెవలప్మెంట్ సొసైటీ సంస్థ రీడ్స్ ప్రాజెక్ట్ మేనేజర్ మహేష్ ఎంఈఏ కిరణ్ కుమార్, ఏఎన్ఎం వరలక్ష్మి ఓ.ఆర్.డబ్ల్యూస్ పద్మ,నీలవతి,షకీలా,సావిత్రి, నాగరాజు పీర్ ఎద్యుకేటర్స్, ప్రజలు, జంగం శ్రీనివాసులు కళా బృందం పాల్గొనడం జరిగింది.

## ఆర్డీటికి అందుతున్న విదేశీ సాయాన్ని పునరుద్ధరించాలి

-తహాశీల్దార్‌కు వినతిపత్రం అందచేసిన సంస్థ సభ్యులు



తహాశీల్దార్‌కు వినతిపత్రం అందచేస్తున్న దృశ్యం

గోరంట్ల, మే 29 ప్రభాతవార్త

ఆర్డీటి సంస్థ సేవా కార్యక్రమాలకు అందుతున్న ఫారిన్ కాంట్రిబ్యూషన్‌ను పునరుద్ధరించాలని పాలసముద్రం ఆర్డీటి సంస్థ సంఘ సభ్యులు గురువారం తహాశీల్దార్ మారుతికి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా మండల వ్యాప్తంగా వున్న ఆర్డీటి సంఘ సభ్యులు హజరై మాట్లాడుతూ ఆర్డీటి సంస్థ ఆవిర్భావం నుండి పేదల సంక్షేమం, అభివృద్ధి, ఉన్నత విద్య, ఉచిత వైద్య సేవలకు అధిక ప్రాధాన్యతనిస్తూ ఎన్నో కార్యక్రమాలను చేపట్టిందన్నారు. ఆర్డీటి సంస్థకు ఫారిన్ కాంట్రిబ్యూషన్ ఫండ్ రెగ్యులేజేషన్ రాకపోవడంతో పేదలు ఎంతో నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పేదల అభివృద్ధి, సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని కేంద్రం ఆర్డీటి సంస్థకు ఫారిన్ ఫండ్ రెగ్యులేజేషన్ వెంటనే పునరుద్ధరించాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పాలసముద్రం గ్రామ ఆర్డీటి సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

## మహా జనంతో మహానాడుకు గోరంట్ల హైవే పసుపు మయం

-గోరంట్ల మీదుగా హైవే మొత్తం మంత్రి సవితమ్మ సైన్యంతో పసుపు మయం -వేలాది మందికి అల్పాహారం ఏర్పాటు చేసిన గోరంట్ల మండల కన్వీనర్ బాలకృష్ణచౌదరి



వందలాది వాహనాలతో పయనమైన దృశ్యం

గోరంట్ల, మే 29 ప్రభాతవార్త

కడపలో జరుగుతున్న 44వ మహానాడుకు మంత్రి సవితమ్మ ఆధ్వర్యంలో పెనుకొండ నుండి భారీ ఎత్తున తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు గురువారం బయలుదేరి వెళ్లారు. పెనుకొండ నియోజకవర్గంలోని గోరంట్ల,సోమందేపల్లి, పెనుగొండ, పరిగి, రొద్దం మండలాలనుండి దాదాపు 170బస్సులు,50కార్లలో మంత్రిసవితమ్మఆధ్వర్యంలోపెద్దఎత్తున పెనుకొండ నుండి గోరంట్లకు చేరుకున్నారు. అనంతరం గోరంట్లలోని జీవనవాండ్లపల్లి గ్రామ సమీపంలో మారెమ్మ గుడి వద్ద గోరంట్ల మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ గుత్తా బాలకృష్ణచౌదరి వేలాదిమంది టిడిపి శ్రేణులకు అల్పాహారం ఏర్పాటు చేశారు. అనంతరం గోరంట్ల కదిరి నేషనల్ హైవే మొత్తం వందలాది బస్సులతో పసుపు మయంగా మారి కడపకు పయనమయ్యారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ బాలకృష్ణచౌదరి, మాజీ కన్వీనర్ సోమశేఖర్, నిమ్మల శ్రీధర్, ఉత్తమరెడ్డి, నిడిమామిడప్ప, మాజీ సర్పంచు నరేష్, బెల్లాలచెరువు చంద్ర, సుబ్బారాయుడు, తదితరులు పాల్గొన్నారు.



మంత్రి ఫోటోలతో పయనమైన టిడిపి శ్రేణులు

## మహానాడుకు భారీగా తరలిన తెలుగు తమ్ముళ్లు



పాల్గొన్న శ్రీనివాసరావు తదితరులు

హిందూపురం మే 29 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ అట్టహాసంగా నిర్వహిస్తున్న మహానాడు బహిరంగ సభలో పాల్గొనేందుకు హిందూపురం నుంచి గురువారం ఉదయం పెద్ద సంఖ్యలో ఆపార్టీనాయకులు,కార్యకర్తలు వైఎస్ఆర్‌కడపకు ఉదయం బయలు దేరి వెళ్లారు. చిలమత్తూరు, లేపాక్షి, హిందూపురం రూరల్, పట్టణము నుంచి 80 బస్సుల్లో ర్యాలీగా వెళ్లారు. బహిరంగ సభ ప్రాంగణం వద్ద ఎమ్మెల్యే బాలకృష్ణ రాజకీయ కార్యదర్శి శ్రీనివాసరావు, మున్సిపల్ చైర్మన్ రమేష్, నాయకులు ఆనంద్, మంగేష్, భాస్కర్, సుమో శీనా, రంగారెడ్డి తదితరులు జైతెలుగుదేశం, జైబాలయ్యనినాదాలతో హోరెత్తించారు.

## స్థల వివాదంలో 13 మందిపై కేసు నమోదు



ధ్వంసమైన రాతి దూలాలు ఫైల్ ఫోటో.

గోరంట్ల, మే,29 ప్రభాత వార్త

స్థల వివాదంలో 13 మందిపై కేసు నమోదు చేసినట్లు సిఐ బోయ శేఖర్ తెలిపారు, ఈ సందర్భంగా గోరంట్ల పట్టణంలోని స్టేట్ బ్యాంక్ ఎదుట ఉమర్ ఖాన్ అను యువకుడు స్థలం ను కొనుగోలు చేశాడు, అయితే తమకు హక్కు ఉందని గోరంట్ల పట్టణానికి చెందిన చంద్రశేఖర్ రెడ్డి తో పాటు మరో 12 మంది తన స్థలంలోకి ప్రవేశించి, రాతి దూలాలను ధ్వంసం చేసి, అనవసరంగా ఇబ్బంది పెడుతున్నారని ఉమర్ ఖాన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు 13 మందిపై కేసు నమోదు చేసినట్లు సిఐ వెల్లడించారు.

## క్రమశిక్షణతో కూడిన విద్యకు భవిష్యత్తులో మంచి గుర్తింపు లభిస్తుంది..



ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అవార్డుల ప్రధానం చేస్తున్న పాఠశాల యాజమాన్యం

ధర్మవరం రూరల్ మే 29 ప్రభాతవార్త

క్రమశిక్షణతో కూడిన విద్య భవిష్యత్తులో మంచి గుర్తింపు లభిస్తుందని యశోదమ్మ వకీలు పెద్దయ్య కురుబ కళ్యాణ మండపం డెవలప్మెంట్ సొసైటీ కమిటీ అధ్యక్షులు మాలగుండ్ల మల్లికార్జున, ప్రధాన కార్యదర్శి కప్పల బలరాముడు, కోశాధికారి బండి ఉజ్జినప్ప తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని లక్ష్మీ చెన్నకేశవపురంలో గల శుక్రవారం యశోదమ్మ వకీలు పెద్దయ్య కురుబ కళ్యాణ మండపంలో పదవ తరగతి, ఇంటర్ లో ప్రతిభ చూపిన విద్యార్థినీ విద్యార్థులకు పురస్కార నగదు, అవార్డుల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చదువులో మంచి ప్రతిభను కనపరచడం పట్ల వారు తొలుత విద్యార్థిని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. పదవ తరగతిలో మొత్తం 38 మందికి, ఇంటర్మీడియట్ లో 18 మందికి, జె ఈ ఈ మెయిన్స్ లో గిరక కావ్య కు పురస్కార అవార్డులను ఇవ్వడం జరిగిందన్నారు. పదవ తరగతి, ఇంటర్మీడియట్ లో అధికమార్కుల సాధించిన విద్యార్థులకు ప్రథమ నగదు బహుమతి రూ.3000,ద్వితీయ 2500, తృతీయ 2000 రూపాయలు ప్రకారం నగదు పురస్కారంతోపాటు మెమొంటోలు కూడా పంపిణీ చేశారు. ఈ నగదు పురస్కారానికి దరఖాస్తులు చేసుకున్న మిగిలిన వారందరికీ కూడా 1000 రూపాయలు చొప్పున నగదు పురస్కారాన్ని అందజేశామని తెలిపారు. తదుపరి పదోన్నతి పొందిన నాన్ టీచింగ్ ఉద్యోగ ఉపాధ్యక్షులు దాసరి నాగముని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర విత్తనాభివృద్ధి శాఖ డైరెక్టర్ కమతం కాటమయ్య, గౌరవ ఉపాధ్యక్షులు మాలగ్నుడ రవీంద్ర, ఉపాధ్యక్షులు కోటి వెంకటేశులు, కోశాధికారి పాముల విజయభాస్కర్, గిరక నారాయణస్వామి, గవ్వల బాబు, గవ్వల నారాయణస్వామి తోపాటు డైరెక్టర్లు పాల్గొన్నారు.

## డ్రిప్ స్ప్రింక్లర్ల కోసం రైతులు దరఖాస్తు చేసుకోండి

అమరాపురం మే 29 ప్రభాతవార్త



ఏపీ ఎంఐపి అధికారి

ఆంధ్రప్రదేశ్ మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్టు ద్వారా డ్రిప్పు మరియు స్ప్రింక్లర్ల కోసం రైతుల నుండి దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు ఏపీ ఎంఐపి మడకశిర డివిజనల్ ఎంఐఏఓజీఎన్ నరసింహప్ప తెలిపారు. 202526ఆర్థిక సంవత్సరా నికి సంబం ధించి ఏ.పీ.ఎం.ఐ.పి ప్రాజెక్ట్ క్రిందసత్య సాయి జిల్లా ఏపీ ఎమ్ఐపి ప్రాజెక్ట్ డైరెక్టర్ బి.సుదర్శన్ ఆదేశాలు మేరకు ఆంధ్రప్రదేశ్ మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్టుద్వారా డ్రిప్పు మరి యు స్ప్రింక్లర్స్, కావలసిన రైతులు, రైతుసేవా కేంద్రాల ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు . డ్రిప్పు, స్ప్రింక్లర్స్ కావలసిన రైతులు.1బి,ఎఫ్.ఎం.బి. స్కెచ్,పొలం చెక్కుబంది సర్టిఫికెట్, ఆధార్ కార్డు జిరాక్స్,బ్యాంకు పాస్ పుస్తకం జిరాక్స్,కరెంట్బి ల్లు, యస్.సి,యస్.టి,రైతులు కులంసర్టిఫికెట్ అందజేయాలన్నారు. ఈ సంవ త్సరం నుండి ఎస్సీ ఎస్టీ రైతులకు పట్టాదారు పాసు పుస్తకము నందు 5 ఎకరముల వరకు 100 సబ్సిడీ, పట్టాదారు పాస్ పుస్తకం లో 10 ఎకరాల వరకు ఉన్న ఇతర రైతులకు 90 సబ్సిడీతో 10ఎకరముల పైన ఉన్న రైతులకు 50 సబ్సిడీసబ్సిడీ, ప్రకారంగాను మరియు స్ప్రింక్లర్స్ కావలసిన రైతులు అన్ని కులాల వారికి 50 సబ్సిడీతో, పంపిణీ చేయబడు నని ఆయన తెలిపారు. పూర్తి సమాచారం కోసం7995010074 ఫోన్ నెంబర్ కుసంప్రదించాలన్నారు.ఫీల్డ్ సర్వేఅయిన వెంటనే బీ.ఓ.క్యూ. (ఎస్టిమేషన్) అయిన రైతులు ఆన్లైన్ పేమెంట్స్ చెల్లించవచ్చున్నారు. దళారులను నమ్మి మోసపోవద్దు అని రైతులకు తెలియజేశారు.



ప్రత్యేక పూజలందుకున్న పూర్ణానందస్వామి మూలవిరాట్

## పూర్ణానందస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

-విగ్రహానికి కొనసాగిన అభిషేకాలు, అర్చనలు

ఉరవకొండ, మే 29 ప్రభాతవార్త

పట్టణంలోని రేణుమాకులపల్లి రోడ్డులోగల భువనేశ్వరి ఆలయంలోని పూర్ణానందస్వామి వారికి స్వస్తిశ్రీ విశ్వావసునామ సంవత్సరం జేష్ట మాసం శుద్ధ తదియ గురువారం ప్రత్యేక పూజలు కొనసాగాయి. ఉదయం స్వామివారి విగ్రహానికి అభిషేకం, అలంకరణ, అర్చనలు, పూజలు కొనసాగాయి. పట్టణ గ్రామీణ ప్రాంతాలకు చెందిన భక్తులు స్వామివారిని దర్శించుకొని పూజలు నిర్వహించగా వారికి తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మెన్ గవ్వల సోమశేఖర్, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## నేడు పట్టణంతోపాటు గ్రామాల్లో యోగ పోటీలు

-మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి బి.వి.రవిప్రసాద్

ఉరవకొండ, మే 29 ప్రభాతవార్త



విలేఖరులతో మాట్లాడుతున్న ఎంపీడీవో బి.వి.రవిప్రసాద్

అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని పురస్కరించుకొని యోగాంధ్ర-2025 కార్యక్రమంలో భాగంగా ఈనెల 30వ తేదీన శుక్రవారం మండల వ్యాప్తంగా యోగ పోటీలు నిర్వహించడం జరుగుతుందని మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి బి.వి.రవి ప్రసాద్ తెలిపారు. గురువారం ఆయన స్థానిక విలేఖరులతో మాట్లాడారు. పోటీలు మండలంలోని అన్ని గ్రామాల్లోనూ గ్రామ, వార్డుస్థాయిలో, మండల కేంద్రంలో ఆయుష్, ఆయుర్‌తో కలిసి షిరిడి సాయిబాబా కళ్యాణ మండపంలో పోటీలు జరుగుతాయని ఈ పోటీల్లో 10 సంవత్సరాల వయసు పైబడిన ఎవరైనా పాల్గొనవచ్చున్నారు. పోటీలు యోగాసన, ప్రాణాయామం, ధ్యానం, సూర్య నమస్కార్, యోగ క్విజ్, యోగ గ్రూప్ డాన్స్, యోగ సాంగ్, యోగ పెయింటింగ్, యోగ పోస్టర్ ప్రజెంటేషన్, యోగ వ్యాస రచన అంశాల్లో పోటీలు జరుగుతాయని ఎంపీడీవో బి.వి.రవిప్రసాద్ వివరించారు.

## ఈనెల 31 న శ్రీనివాస డిగ్రీ కళాశాల నందు జాబ్ మేళా...!

ధర్మవరం రూరల్ మే 29 ప్రభాతవార్త

ధర్మవరం పట్టణంలో పుట్టపర్తి రోడ్డు సాయిబాబా గుడి సర్కిల్ నందు గల శ్రీనివాస డిగ్రీ కళాశాల న్డయదు బాలాజీ కళాశాల చైర్మన్ పల్లె వెంకట కృష్ణ కిషోర్ ఆధ్వర్యంలో శనివారం 31 న శ్రీనివాస డిగ్రీ కళాశాల నందు అమెజాన్ వేర్ హౌస్ మేనేజ్మెంట్ మరియు ఆల్ డిజి టెక్నికల్ సపోర్ట్ కంపెనీ వారు జాబ్ మేళా నిర్వహించనున్నట్లు ఆ కళాశాల ప్రిన్సిపల్ ముసలి రెడ్డి ఓ ప్రకటన ద్వారా తెలియజేశారు. ఈ ఇంటర్వ్యూలకు అన్ని కళాశాలల న్డయదు 2023,2024,2025, సంవత్సరం లో డిగ్రీ అర్హత పూర్తి చేసుకున్న యువతి యువకులు శనివారం ఉదయం 9 గంటలకు కళాశాల నందు ఇంటర్వ్యూలకు హాజరు కావచ్చు అని ఈ అవకాశాన్ని అర్హత పొందిన ప్రతి విద్యార్థినీ, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపల్ తెలియజేశారు.

## మండల బిజెపి అధ్యక్షుడిగా మంజునాథ్ ఏకగ్రీవంగా ఎంపిక

అమరాపురం మే 29 ప్రభాతవార్త



నియామక పత్రాన్ని అందిస్తున్న దృశ్యం

అమరాపురం మండల బిజెపి అధ్యక్షుడిగా మంజు నాథ్ ఏకగ్రీవంగా ఎంపికైనట్లు మండ ల ఎన్నికల ఇన్చార్జ్ పార్లమెంట్ కన్వీనర్ రమణమూర్తి తెలి పారు. ఈ కార్యక్ర మానికి రమణ మూర్తితో పాటు జిల్లా ప్రధాన కార్యదర్శి బడబాగ్ని అమర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సరస్వతీ విద్యా మందిరం పాఠశాల ఆవరణం నందు బిజెపి నాయకులతో సమావేశమైనారు. పార్లమెంట్ కన్వీనర్ మాట్లాడుతూ బిజెపి పార్టీని మండలంలో బలోపేతం చేయాలని అదేవిధంగా వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలపై పార్టీ అధిష్టానాల సూచనల మేరకు సలహాలను అందించారు. మండల బిజెపి పార్టీ అధ్యక్షుడిగా ఎన్నికైన మాట్లాడుతూ మండలంలో బిజెపి పార్టీని బలోపేతం చేయడానికి స్థానిక నాయకుల కార్యకర్తల సహకారంతో కృషి చేస్తానని పేర్కొన్నారు. పార్టీ ఆదేశాలను పాటిస్తూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆశయాలను ప్రజల్లో తీసుకెళ్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలోని బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## లింగ వివక్షత, క్షయ వ్యాధి పై అవగాహన కార్యక్రమం

సత్యసాయి జిల్లా వైద్యము మే 29 ప్రభాతవార్త:



క్షయ లింగ వివక్షత పై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

బ్రాహ్మణపల్లి గ్రామంలో గురువారం లింగ వివక్షత మరియు క్షయ వ్యాధి (ట్యూబర్క్యులోసిస్) పై అవగాహన కార్యక్రమం వైద్య ఆరోగ్య శాఖ వారు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సామాజిక ఆరోగ్య అధికారి నాగేష్, డిటిసి సూపర్వైజర్ అబిద్ పాల్గొని స్థానిక ప్రజలకు సుస్పష్టమైన అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ,"బేటీ బచావో-బేటీ పడావో" అనేనినాదంతో ప్రతి ఆడపిల్ల భద్రంగా, స్వేచ్ఛగా జీవించే హక్కుతో పాటు సమాజ అభివృద్ధిలో ముఖ్య పాత్ర పోషించాలన్నారు. గర్భధారణ తర్వాత లింగ నిర్ధారణ నేరమని, దీని నివారణకు పిసిపిఎన్‌డిటి చట్టం అమలులో ఉందని తెలియజేశారు. పిండం లింగాన్ని గుర్తించడం, బహిర్గతం చేయడం నిషేధించబడినదని, ఈ చట్టాన్ని ఉల్లంఘించిన వారికి జైలు శిక్ష, జరిమానా విధించబడుతుందని వివరించారు.ప్రతి ఆడపిల్ల ధైర్యం,వివేకానికి ప్రతీకగా నిలవాలని, ఆమెపుట్టింటికి ప్రాణదీపం, మెట్టినింటికి మణిదీపంగా మెలగాలని ఆకాంక్షించారు. ఆడబిడ్డ తల్లిదండ్రులకు భారం కాదని, ఆమె దేవుడు ఇచ్చిన వరమని పేర్కొన్నారు.అనంతరం క్షయ వ్యాధి పై అవగాహన కల్పిస్తూ, ఈ వ్యాధిని నిర్లక్ష్యం చేయరాదని, రెండు వారాలకు పైగా దగ్గు, ఛాతిలో నొప్పి, జ్వరము, బరువు తగ్గడం, ఆకలి మందగించడం వంటి లక్షణాలు కనిపించిన వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. క్షయ వ్యాధి ఉన్నవారికి ఉచిత వైద్యం, పోషకాహారం కొరకు ప్రభుత్వం రూ.6000 ఆర్థిక సాయం అందిస్తుందని, సన్నిహిత వ్యక్తులకు సి వై టి బి పరీక్షలు నిర్వహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ వెంకట రమణ, ఆరోగ్య కార్యకర్త అనురాధ, టి బి హెచ్ వి రాజేశ్వరి, ఆశా కార్యకర్త గులాబ్ జాన్, లింక్ వర్కర్ శిల్ప పాల్గొన్నారు.

## ఉరవకొండలో మళ్లీ మొదటికొచ్చిన ట్రాఫిక్ సమస్య..!

-క్లాక్‌టవర్ చుట్టూ తోపుడు బండ్లు పెడుతుండటంతో రాకపోకలకు ఇబ్బందులు -కొన్నాళ్లు ట్రాఫిక్‌ను నియంత్రించి ఇప్పుడు పట్టించుకోని పంచాయతీ, పోలీసులు



క్లాక్‌టవర్ కూడలిలో స్తంభించిన ట్రాఫిక్ దృశ్యం (ఫైల్ ఫోటో)

ఉరవకొండ, మే 29 ప్రభాతవార్త

నియోజకవర్గ కేంద్రమైన ఉరవకొండ పట్టణంలో ట్రాఫిక్ సమస్య మళ్లీ మొదటికొచ్చింది. స్థానిక క్లాక్‌టవర్, చర్చి సర్కిళ్లు, పాత బస్టాండు, చాబాల రోడ్డు, కవితా సర్కిల్, గుంతకల్లు రోడ్డు తదితర ప్రాంతాల్లో తోపుడుబండ్లు, ఆటోల్లో పండ్లు, కూరగాయలు విక్రయించే వ్యాపారుల్లో చాలా మంది తమ తోపుడు బండ్లు, ఆటోలను ప్రధాన రోడ్లపైకి తెచ్చి ఇష్టారాజ్యంగా వాపారాలు చేసుకొంటుండటంతో వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తోంది. ఇదివరకు ఈ సమస్య వచ్చిన సమయంలో మేజర్ గ్రామ పంచాయతీ పోలీసులతో సమన్వయం చేసుకొని పంచాయతీ సిబ్బందిని ఆయా కూడల్లో పర్యవేక్షణకు ఏర్పాటుచేసి ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించేలా తోపుడు బండ్లు, ఆటోలను నిలపకుండా పకడ్బందీ చర్యలు చేపట్టగా ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. అయితే దాదాపు రెండు నెలల కాలంగా పరిస్థితి మళ్లీ మొదటికొచ్చింది. ప్రధాన కూడళ్లలో తోపుడు బండ్లు, ఆటోలు ఎక్కడపడితే అక్కడి నిలిపి ఉంచి వ్యాపారాలు చేసుకొంటుండటంతో వాహనాల రాకపోకలకు తీవ్రఇబ్బందులు ఏర్పడుతున్నాయి. ప్రతి సోమవారం జరిగే సంతరోజుల్లో పరిస్థితి మరింతఅధ్వాన్నంగా మారుతోం దని ప్రజలు వాపోతున్నారు. ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు పంచాయతీ, పోలీసులు చర్యలు తీసుకుంటారో లేదో వేచి చూడాల్సి ఉంది.

## యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం



అధికారులు సమీక్ష నిర్వహిస్తున్న దృశ్యం

గుత్తి, మే 29 ప్రభాతవార్త

నేటి సమాజంలో మారుతున్న జీవనశైలి కారణంగా ప్రతి ఒక్కరూ యోగాసనాలు వేయాలని అధికారులు పేర్కొన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గురువారం మండలస్థాయి అధికారులతో యోగాడే విజయ వంతంపట్ల సమీక్షనిర్వహించారు. ఈసందర్భంగా ఆర్డీఒశ్రీనివాసులు మాట్లా డుతూ యోగాసనాల పట్ల ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన ఆవశ్యకత ఎంతైనా వుందన్నారు. గుత్తి కోటపై గుర్రపుశాల వద్ద నిర్వహించనున్న సామూహిక యోగాసనాల కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అన్ని శాఖల అధికారులు కృషి చేయాలని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో డిఎల్‌డిఒ విజయలక్ష్మి, మున్సిపల్ కమీషనర్ జబ్బార్‌మియా, తహాశీల్దార్ ఓబులేసు, ఎంపిడిఒ ప్రభాకర్, తదితర అధికారులు పాల్గొన్నారు. అనంతరం సమావేశ మందిరంలో యోగాసనాలను వేశారు.

## సిపిఎం నాయకులు మోసం చేశారు

బాధిత మహిళలు డిఎస్పీకు పిర్యాదు




డీఎస్పీ మహేష్ కు పిర్యాదు చేస్తున్న బాధితులు

హిందూపురం టౌన్ మే 29 ప్రభాతవార్త

సిపిఎం పార్టీ నాయకులు ఇళ్ల స్థలాలు ఇప్పిస్తామని తమను మోసం చేశారని గురువారం హిందూపురంకు చెందిన మహిళలు లక్ష్మీదేవి, లక్ష్మి, రమా, మునెమ్మ, లక్ష్మీదేవి, హాఫీజ్, లావణ్య తదితరులు హిందూపురం డిఎస్పి మహేష్‌కు ఫిర్యాదు చేశారు. సొంత ఇల్లు లేని నిరుపేద మహిళలను సిపిఎం నాయకులు టార్గెట్ చేసుకొని ఇళ్ల స్థలాలు ఇప్పిస్తామని వారి వద్ద నుంచి డబ్బులు వసూలు చేశారు. దీనిపై సదరు మహిళా బాధితులు బుధవారం హిందూపురం డిప్యూటీ తాహసిల్దార్ కు ఫిర్యాదు చేయడంతో సిపిఎం పార్టీ నాయకులు తమపైనే ఫిర్యాదు చేస్తారా అంటూ బాధిత మహిళలను కాళ్లు చేతులు విరిచివేస్తామని బెదిరింపులకు పాల్పడినట్లు బాధితులు డీఎస్పీ ముందు వాపోయారు.సిపిఎం పార్టీ నాయకుల నుంచి తమకు రక్షణ కల్పించాలని రాతపూర్వకంగా పిర్యాదు చేశారు. హిందూపురం పట్టణ సమీపంలోని కొల్లకుంట వద్ద ఉన్న సర్వే నంబర్ 21లో స్థలాలు ఇప్పిస్తామని మహిళల నుంచి సిపిఎం నాయకులు డబ్బులు వసూలు చేసినట్లు మహిళలు ఆరోపించారు.

## మహానాడులో ఆర్థిక శాఖ మంత్రిని కలిసిన బెలుగుప్ప ఎంపిపి పెద్దన్న



మంత్రి పయ్యావుల కేశవ్‌తో ఎంపిపి పెద్దన్న

బెలుగుప్ప, మే 29 ప్రభాతవార్త

కడప జిల్లాలో నిర్వహించిన మహానాడులో 2024 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయవంతం కావడంతో కడప పట్టణంలో తొలి మహానాడు నిర్వహించారు. ఈ మహానాడుకు మండల నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. బెలుగుప్ప ఎంపిపి పెద్దన్న, టిడిపి నాయకులు చింతలపల్లి నాగరాజు, శివశంకర్‌నాయుడు, రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవన్‌ను మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఎంపిపి పెద్దన్న మాట్లాడుతూ.. ఆనాడు తెలుగుదేశం పార్టీ ఏర్పాటు చేసిన నందమూరి తారక రామారావు 1983లో పెద్దన్న ఎన్టీఆర్‌పై అభిమానంతో ఒక కార్యకర్తగా పని చేసి ఎంపిపి స్థాయికి ఎదిగాడని, తారక రామారావు ఏర్పాటు చేసిన సంక్షేమ పథకాలు, 2 రూపాయలకు కిలోబియ్యం, పేదలకు కూడు గూడు గుడ్డ, ఆస్తిలో స్త్రీలకు హక్కు కల్పించిన ఘనత నందమూరి తారక రామారావుకు దక్కుతుందని తెలిపారు. అందులో భాగంగా కడపలో ఏర్పాటు చేసిన మహానాడులో చంద్రబాబునాయుడుని ఏకగ్రీవంగా జాతీయ అధ్యక్షునిగా ఎన్నుకోవడం పట్ల ఎంపిపి పెద్దన్న శుభాకాంక్షలు తెలియజేశారు.

# గాండ్ల తెలికుల పిల్లలు విద్యారంగంలో ప్రతిభను చాటుతుండడం గర్వకారణం

**- పోటీ తత్వంతో ఉన్నత స్థానాలకు చేరుకుని సామాజికంగా సేవలందించాలి - రాజకీయ, ఆర్థిక, సేవా రంగాల్లోనూ ముందడుగు వేయాలి - ప్రతిభ అవార్డుల ప్రధానంలో గాండ్ల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు పెరవల్లి రాము, రాష్ట్ర నాయకురాలు విశాలాక్షి, ముఖ్య నేతలు**



మాట్లాడుతున్న గాండ్ల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు పెరవల్లి రాము



రివార్డులు అందజేస్తున్న దృశ్యం

అనంతపురం, మే 29 ప్రభాతవార్త బ్యూరో

నేటి పరిస్థితులకు అనుగుణంగా విద్యారంగంలో పోటీ పడుతూ కష్టపడి చదువుతూ గాండ్ల తెలికుల సామాజిక వర్గ విద్యార్థులు ప్రతిభను చాటుతుండడం గర్వకారణమని, పదో తరగతి, ఇంటర్మీడియట్ ఫైనల్ పరీక్ష ల్లో ఉత్తమ మార్కులు సాధించి ఇటు తల్లిదండ్రులకు, అటు సామాజిక వర్గానికి మంచి పేరు తేవడం హర్షనీయమని అఖిల గాండ్ల తెలికుల సంక్షేమ సంఘం అనంతపురం జిల్లా శాఖ అధ్యక్షులు పెరవలి రాము, రాష్ట్ర నాయకురాలు చిత్రచే యుడు విశా లాక్షి ప్రశంసించారు.

గురువారం అనంతపురంలోని శ్రీనివాస్ నగర్ నందున్న శ్రీ బాలాజీ కళ్యాణ మండపంలో 2025 సంవత్సరం టెన్త్, ఇంటర్ సెకండ్ ఇయర్ పరీక్షల్లో ఉత్తమ మార్కులు సాధించిన 41 మంది విద్యార్థిని విద్యార్థులను విద్యా కమిటీ కన్వీనర్ పార్లపల్లి రవి నేతృత్వంలో గాండ్ల తెలికుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పెరవలి రాముతో పాటు, గాండ్ల సంఘం రాష్ట్ర నాయకు రాలు చిత్రచేడు విశాలాక్షి, అఖిల గాండ్ల తెలియకుల ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ల సంక్షేమ సంఘం (ఏజిటి యుపి ఎస్ఎస్) అనంతపురం జిల్లా అధ్యక్షులు నరసింహుడు, ప్రధాన కార్యదర్శి గవ్వల రమేష్, ఆ సంఘ నేతలు, రాష్ట్ర మహిళ కార్యదర్శి కే. విజయ లక్ష్మి, గాండ్ల వెంకట రత్న మ్మ, సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సుభాష్ చంద్రబోస్, ప్రధాన కార్యదర్శి వెంకటరాముడు, జిల్లా మహిళా నాయకురాలు లలితమ్మ, జిల్లా నేతలు మమత ఫర్నిచర్స్ రఘురామ్, లక్ష్మీ నారాయణ, ముకుం దాపురం గంగాధర్, రాష్ట్ర గాండ్ల కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ నరసయ్య, శ్రీ సత్యసాయి జిల్లా సంక్షేమ సం ఘం అధ్యక్షులు గంగప్ప, ఉమ్మడి అనంతరం జిల్లా ముఖ్య నేతలు, తది తరులు పాల్గొని ప్రసంగించారు. కార్యక్రమంలో పెరవలి రాము విశాలాక్షి మాట్లాడుతూ, సేవా దృక్ప థాన్ని ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలని, ఉన్నత చదువులు చదివి మంచి స్థాయికి చేరుకోవాలని, సమాజానికి, సొంత సామాజిక వర్గానికి చేయూత నివ్వాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులకు ప్రశంసా పత్రాలు, నోట్ బుక్స్, స్కూల్ బ్యాగులు, మోమెం టును అందించి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏజిటి యుపి ఎస్ఎస్ నాయకులు, అనంతపురం జిల్లా నుంచి విద్యార్థిని విద్యార్థుల తల్లిద oడ్రులు, సామాజిక వర్గీయులు, ఉమ్మడి జిల్లాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయులకి ప్రమోషన్లలో అన్యాయం చేస్తే సహించబోము

**- స్కూల్ అసిస్టెంట్లకు ప్రమోషన్ విషయంలో డీఈఓకి చర్చించిన ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ**



డిఇఓకు వినతిపత్రం అందజేస్తున్న ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ

అనంతపురం న్యూటౌన్, మే 29 ప్రభాతవార్త

ప్రస్తుతం జరుగుతున్న స్కూల్ అసిస్టెంట్లకు పోస్టింగులు, ప్రమోషన్లు, రిజర్వేషన్ పాటించాలని అడక్వసి అమలుపరచాలని డీఈఓని ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు కోరారు. మా విజ్ఞప్తిని మన్నించి కౌన్సిలింగ్ను మధ్యాహ్నంకు మూడు గంటలకు వాయిదా వేసినట్లు తెలిపారు. అన్ని రకాల పోస్టు రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించాలని డిఇఓకి విజ్ఞప్తి చేయడం జరిగిందన్నారు. జీవో నెంబర్ 77ను సక్రమంగా అమలుపరచాలని దళిత గిరిజన ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని ప్రమోషన్లు 24 మందికి ఇవ్వాలని. అనంతపురం జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు నెరమెట్ల ఎల్లన్న. ఆర్ఇఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రామచంద్ర, ఆర్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు జీవీ ఉజ్వల్, ఎంఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నగేష్, జై భీమ్ సేన వ్యవస్థాపక అధ్యక్షులు, ఆకులేడు ఓబులేష్, ఎంఎస్ఎఫ్ నాయకులు శివ యాలేరు, శివశంకర వరప్రసాద్, గంగాధర తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ ఆధ్వర్యంలో భోజన ఏర్పాట్లు



కార్యకర్తలకు అన్నం వడ్డిస్తున్న బండారు కిన్నెర శ్రీ



జెండా ఊపి ప్రారంభిస్తున్న బండారు కిన్నెర శ్రీ

శింగనమల, మే 29 ప్రభాతవార్త

మహానాడు కార్యక్రమానికి తరలివెళ్తున్న టిడిపి కార్యకర్తలు, నాయకుల కోసం రైల్వే కొండాపురం మండలం చౌడుపల్లి గ్రామం ఇండియన్ పెట్రోల్ బంక్ ఎదురుగా ఉన్న జిల్లా పరిషత్ హైస్కూల్ గ్రౌండ్‌లో గురువారం ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ ఆధ్వర్యంలో టిడిపి నాయకులకు కార్యకర్తలకు భోజన సదుపాయాన్ని కల్పించారు. ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ సోదరి బండారు కిన్నెరశ్రీ స్వయంగా కార్యకర్తలకు భోజనాలను వడ్డించారు. ఈ సందర్భంగా మహానాడుకు వెళ్తున్న ప్రతి ఒక్కరు తప్పకుండా ఇక్కడ భోజనం చేసి వెళ్లాలని ఆమె పిలుపునిచ్చారు. భోజనం అనంతరం మహానాడు బహిరంగ సభకు వెళ్తున్న టిడిపి నాయకులు, కార్యకర్తలకు బండారు బండారు కిన్నెరశ్రీ టిడిపి జెండా ఊపగా బస్సులు బయల్దేరి వెళ్లాయి.

## ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా



ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తున్న దృశ్యం

కూడేరు, మే 29 ప్రభాతవార్త

కూడేరు గ్రామంలో గత పది హేను రోజులుగా త్రాగునీటి కోసం గ్రామ ప్రజలు నానా ఇక్కట్లు పడుతున్నారు. బోర్లకు మోటర్లు బిగించినా నీరు అడ గంటి పోవడం తో రాలేదు. శ్రీ సత్యసాయి బాబా వాటర్ కూడా రాకపోవడంతో ప్రజలు తీవ్ర నీటి ఎద్దడిని ఎదుర్కొ ంటున్నారన్న విషయాన్ని ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ దృష్టికి సర్పంచ్ మీనుగ లలితమ్మ తీసుకెళ్లగా ఆయన ఆర్డబ్ల్యూఎస్ అధికారి నాగదివ్య ఎంపీడీఓ కుళ్లాయిస్వామితో మాట్లాడి నీటి కొరత రాకుండా ప్రజలు ఇబ్బంది పడకుండా ప్రస్తుతం త్రాగునీటిని ట్యాంకర్ల ద్వారా సరఫరా చేయమని ఆదేశించడంతో టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి సూచనలతో సర్పంచ్ లలితమ్మ ఆధ్వర్యంలో గ్రామం మొత్తం ట్యాంకర్ల ద్వారా త్రాగునీ టిని సరఫరా చేస్తున్నట్టు ఆర్డబ్ల్యూఎస్ అధికారి నాగదివ్య, పంచాయతీ కార్యదర్శి రమాదేవి విలేకరులకు తెలిపారు.

## రైతు సేవా కేంద్రాలకు చేరిన విత్తన వేరుశనక్కాయలు



విత్తన వేరుశనక్కాయలను పరిశీలిస్తున్న వ్యవసాయ సిబ్బంది

శింగనమల, మే 29 ప్రభాతవార్త

ఖరీఫ్-2025కు సంబంధించి శింగనమల మండలానికి 1400 క్వింటాళ్లు కె6 రకం, టిసిజిఎస్ 1694 రకం 100 క్వింటాళ్లు, వెరసి మొత్తం 1500 క్వింటాళ్లు వేరుశనగ విత్తనం మండలానికి కేటాయించినట్లు మండల వ్యవసాయ అధికారి ఎస్.అన్వేష్ కుమార్ తెలిపారు. ఆయన గురువారం పత్రికా ప్రకటన విడుదల చేస్తూ, మండల పరిధి లోని పెరవలి, వెస్ట్ నర్సాపురం, రాచేపల్లి, ఆకులేడు, సోదనపల్లి, శింగన మల, సలకం చెరువు రైతు సేవా కేంద్రాలకు ఇప్పటి వరకు 701.4 క్వింటా ళ్లు కె6 రకం రావడం జరిగిందని, జిల్లా అధికారుల ఉత్తర్వుల మేరకు రేపటి నుంచి రైతులకు రాయితీ వేరుశనగ విత్తనం రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభిస్తామని తెలిపారు.

## ఎస్ఏ ఇంగ్లీషు పదోన్నతుల సంఖ్య పెంపు కోసం ధర్నా



నినాదాలు చేస్తున్న ఉపాధ్యాయులు

అనంతపురం న్యూటౌన్, మే 29 ప్రభాతవార్త

ఉమ్మడి అనంతపురం జిల్లా స్కూల్ అసిస్టెంట్ ఇంగ్లీష్ పదో న్నతులు ముందు ఉన్న ఖాళీలు 230 ఇవ్వాలని కేవలం 19 మాత్రమే ఉన్నాయి అనడం అన్యాయం దీన్ని నిరసిస్తూ గు రువారం అనంతపురం నగర పాలక బాలికోన్నత పాఠశాల వద్ద జరిగిన ధర్నా కార్యక్రమంలో పాల్గొ న్నా రు. ఈ సందర్భంగా డిఈఓ ధర్నా శిబిరం దగ్గరికి వచ్చి స్కూల్ అసిస్టెంట్ ఇంగ్లీష్ పదోన్నతుల ఖాళీల విషయము డైరెక్టర్‌కి లెటర్ పంపామని తెలి పారు. ఈ ధర్నాలో సూర్యుడు, రమణారెడ్డి రామాంజనేయులు, సిరా జుద్దీన్, రాయల్ వెంకటేష్, లింగమయ్య, శ్రీనివాస్ రెడ్డి శ్రీనివాస్ నాయక్, కరణ ం హరికృష్ణ విష్ణువర్ధన్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, జయరాం నాయక్, వెంకట రత్నం, శంకరమూర్తి, జైపాల్ నాయుడు, చంద్రశేఖర్, సుధాకర్ హరి ప్రసాద్ రెడ్డి, బండారు శంకర్, నరసింహారెడ్డి,రవి నాయక్, వాణిశ్రీ త్రివేణి విజ యశ్రీ, లక్ష్మీదేవి, కౌసర్ భాను,సురేష్, కేశవరెడ్డి, నాగభూషణ, శ్రీధర్ గౌడ్, ఈరప్ప, నరసింహులు, శేషగిరి, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## యోగాంధ్ర కార్యక్రమంలో అందరూ భాగస్వామ్యం కావాలి



యోగా చేస్తున్న అధికారులు

శింగనమల, మే 29 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో గురువారం అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎంపిడిఓ కార్యాలయం సిబ్బంది, సచివాలయ ఉద్యోగులు యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ.. యోగాంధ్ర కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వామ్యమై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలని యోగా కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతో ందన్నారు. శరీరం ఫిట్‌నెస్‌గాఉంటే ఎంతటి రోగాలనైనా మన శరీరం తట్టుకుంటుందని, మనందరం ఆరోగ్యంగా ఉండి మన కుటుంబాన్ని పోషఇంచుకోగల మనోధైర్యం, సంకల్పం ఇలాంటి యోగాతోనే సాధ్యమవుతుందన్నారు.

## మహానాడుకు తరలివెళ్లిన శింగనమల మండల టిడిపి నేతలు



మహానాడులో ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీతో టిడిపినాయకులు



మహానాడుకు బయల్దేరుతున్న శింగనమల టిడిపి నేతలు

శింగనమల, మే 29 ప్రభాతవార్త

కడపలో జరుగుతున్న మహానాడు బహిరంగ సభకు గురువారం శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ ఆధ్వర్యంలో టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. ఈ సందర్భంగా మహానాడు ప్రాంగణంలో ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీని మర్యాద పూర్వకంగా కలిశారు. జిల్లా టిడిపి అధికార ప్రతినిధి దేగల కృష్ణమూర్తి, మాసుల్ చంద్రమోహన్, టిడిపి సీనియర్ నాయకులు సి.వెంకటేష్, ముంతా వెంకటేష్, తరిమెల విజయ్ కుమార్, కోయగూర పెద్దన్న, బాషా, వీరాంజినేయులు, సురేష్, గంగరాజు, బెస్త కృష్ణమూర్తి, డీలర్ మాబు, బెస్త పాపన్న, నరేష్, ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున మహానాడులో పాల్గొన్నారు.

## విద్యుత్ సరఫరా అంతరాయం సమస్యను పరిష్కరించండి

**- నిరంతర విద్యుత్ సరఫరాకు చర్యలు తీసుకోండి - ఏఈ మధుసూదన్‌ను కలిసి విన్నవించిన జనసేనపార్టీ అధ్యక్షులు ధనుంజయ**



ఏఈ మధుసూదన్‌తో చర్చిస్తున్న జనసేనపార్టీ అధ్యక్షులు ధనుంజయ

పామిడి, మే 29 ప్రభాతవార్త

ఏపిఎస్పిడిసిఎల్ అధికారులు పట్టణ గ్రామీణ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా అంతరాయం సమస్యలను పరిష్కరిస్తూనే వినియోగదారులకు మెరుగైన సేవలను అందించాల్సిన అవస రం ఎంతైనావుందని జనసేన పార్టీ అధ్యక్షులు ధనుంజయ పేర్కొన్నారు. ఏపి ఎస్పిడిసిఎల్ కార్యాలయం నందు గురువారం ఏఈ మధుసూదన్‌ను కలిసిన జనసేనపార్టీ అధ్యక్షులు ధనుంజయ విద్యుత్ సమస్యలపై చర్చి ంచారు. పట్టణం గ్రామీణ ప్రాంతాల్లో విధ్యుత్ కోతలను నివారించి నిరంతర విధ్యుత్ సరఫరాను అందించాలని కోరారు. ఎప్పుడు పడితే అప్పు డు విధ్యత్ సరఫ రాకు అంతరాయం ఏర్పడు తుందని దీంతో గృహ వినియో గదారులు, రైతు లు ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. ఎక్కడైన విధ్యుత్ సమస్య ఉత్పన్నమైనప్పుడు విధ్యుత్ సరఫరాను పూర్తిగా నిలిపివే యకుండా కేవలం ఆప్రాంతంలోనే విధ్యుత్ పరఫరాను నిలిపివేసి సమస్యను పరిష్కరించిన వెంటనే సరఫరాను పునరుద్దరించే ప్రక్రియలో బాగంగా ప్రతి ట్రాన్స్‌ఫార్మర్ వద్ద ఏబి స్విచ్చులను ఏర్పాటు చేయాలని, లోవోల్టేజి సమస్యను అధిగమిం చేందుకు అధనపు ట్రాన్స్‌ఫార్మర్లను నెలకొల్పాలని తెలియజే శారు. స్పందిం చిన ఏఈ మధుసూ దన్ మాట్లాడుతూ పట్టణంలో లోవోల్టేజి సమస్య ఉత్పన్నం కాకుండా ఇప్పటికే అనేక ప్రాంతాల్లో అధనపు ట్రాన్స్ ఫార్మర్లను ఏర్పాటు చేశామంటూ విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగ కుండా చర్యలు చేపడుతూ వినియోగదారులకు మెరుగైన సేవలను అందిస్తామని హామి ఇచ్చారు. ఈకార్యక్రమంలో జనసేనపార్టీ మండల ప్రధాన కార్యదర్శులు వేణు గోపాల్, శ్రీనివాసులు, నాయకులు రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్డిటి రక్షణ పేద విద్యార్థులకు ఎంతో అవసరం

**- తలారి రంగయ్య పో రాటానికి విద్యార్థి విభాగం తోడుగా ఉంటుంది - వైసిపి విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ యాదవ్**



తలారిరంగయ్యను సన్మానిస్తున్న వైసిపి విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు

అనంతపురం సిటీ, మే 29 ప్రభాతవార్త

జిల్లాలో ఆర్డిటిని రక్షించుకోవాల్సిన బాధ్యత పేద విద్యార్థులపై ఎంతో ఉందని వైసిపి విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ యాదవ్ పిలుపునిచ్చారు. మాజీ ఎంపి తలారి రంగయ్య సేవ్ ఆర్డిటి కార్యక్రమంలో భాగంగా చేపట్టిన దీక్షకు విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ యాదవ్ మద్దతుగా నిలిచారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ యాదవ్ మాట్లాడుతూ.. జిల్లాలో ఆర్డిటి సంస్థ ద్వారా వేల మంది విద్యార్థులు లబ్ధి పొంది నేడు ఉన్నత స్థాయిలో ఉన్నారన్నారు. పదో తరగతిలో ఉన్నత మార్కులు సాధించిన పేద విద్యార్థులకు ఆర్డిటి సెట్ ద్వారా అర్హత సాధించిన వారికి కార్పోరేట్ విద్యను అందించారన్నారు. నేడు ఆర్డిటికి ఎఫ్‌సిఆర్ఏ నిధులు రాకపోవడంతో ఈ ఏడాది ఆర్డిటి సెట్‌ను సైతం రద్దు చేయడం వల్ల ప్రతిభ విద్యార్థులకు దూరమయ్యే పరిస్థితి ఏర్పడిందన్నారు. కూటమి ప్రభుత్వం కక్ష సాధింపులో భాగంగా ఆర్డిటికినిధులు రాకుండా అడ్డుకుంటోందని ఆరోపించారు. సేవ్ ఆర్డిటి కార్యక్రమంలో భా గంగా మాజీ ఎంపి తలారి రంగయ్య జూన్ 4 నుంచి 16 రోజులపాటు చేపట్ట నున్న పాద యాత్రలో విద్యార్థులు పాల్గొని ఆర్డిటిని కాపాడుకునేం దుకు ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో విద్యార్థి విభాగంజిల్లా ఉపాధ్యక్షులు మంజునాథ్‌రెడ్డి, కార్యదర్శిలు కిషోర్, గంగశివుడు యాదవ్, నగర కార్యదర్శిలు ఫయాజ్, రఫి, రాహుల్‌రెడ్డి, కార్తిక్, మహ్మద్ బాషా తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఎంపీలు గర్భిణీ స్త్రీలను స్కాన్ సెంటర్లకు పంపవద్దు డి యం హెచ్ ఓ డాక్టర్ ఈ బి దేవి

అనంతపురం వైద్యం మే 29 ప్రభాతవార్త

జిల్లాలో ఉన్న మెడికల్ ప్రాక్టీషనర్లు గర్భిణులను స్కానింగ్ సెంటర్లకు పంపవద్దని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఈ భ్రమరాంబ దేవి హెచ్చరించారు. ప్రభుత్వ ఆసుపత్రులలో గర్భిణీలకు మెరుగైన వసతులతో వైద్యం అందుతుందని అర్హత కలిగిన వైద్యుల వద్ద మాత్రమే గర్భిణీలు వైద్యం చేయించుకోవాలని వైద్యుల సూచన మేరకే స్కానింగ్‌కు వెళ్లాలని అ న్నారు స్కానింగ్ సెంటర్ యజమానుల సైతం ఏ డాక్టర్ ద్వారా రిఫరల్ వచ్చిందో సదర్ కాపీని వారి వద్ద ఉంచుకోవాలని తనిఖీ అధికారులు వచ్చినప్పుడు వాటిని చూపించాలని పేర్కొన్నారు. నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తిం చిన స్కానింగ్ సెంటర్ లపై కఠినమైన చర్యలు తీసుకుంటామని 50 వేల వరకు జరిమానా విధిస్తామని హెచ్చరించారు. ఏ స్కానింగ్ సెంటర్ నిర్వాహ కులైన గర్భస్థ పిండ లింగనిర్ధారణ పరీక్షలకు పాల్పడినట్లయితే అట్టి వారిపై జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఫోన్ నెంబర్ 08554 228234 కు ఫిర్యాదు చేయాలని డి యం హెచ్ ఓ కోరారు.

## కాపునాడు యువజన విభాగం అధ్యక్షులుగా కోలా తేజా నియామకం



కాపునాడు పార్లమెంట్ అధ్యక్షుడిగా ఎన్నికైన తేజను అభినందిస్తున్న కాపు సంఘం నాయకులు

అనంతపురం వైద్యం మే 29 ప్రభాతవార్తఆంధ్రప్రదేశ్ కాపునాడు అనుబంధ విభాగమైన యువజన విభాగం అనంతపురం పార్లమెంట్ అధ్యక్షుడిగా అనంతపురం నగరానికి చెందిన కోలా తేజస్ ను నియమించి నట్లు రాష్ట్ర కాపునాడు యువజన విభాగము అధ్యక్షులు పూల చైతన్య ప్రకటనలు తెలిపారు. ఈ సంధర్బం గా తేజా మాట్లాడుతూ అనంత పూ ర్ పార్లమెంట్ పరిధిలో ఉన్న బలిజ కులస్తుల సమస్యల పైన నిరంతర రాజీలేని పోరాటం చేస్తూ, కుల సమస్యల మీద, కుల హక్కుల మీద అనం తపూర్ పార్లమెంట్ పరిధిలో ఉన్న ప్రతి ఒక్క బలిజ సోదరులకి నిరంతరం అందుబాటులో ఉంటూ, అలాగే కుల స్తులందరూ ఆర్థికంగా, సామాజి కపరంగా, రాజకీయంగా ముందుకు వెళ్లేం దుకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా నియమించిన రాష్ట్ర కాపునాడు ప్రతిని ధులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ మహిళా కాపునాడు స్టేట్ జనరల్ సెక్రెటరీ పేరూరు మహాలక్ష్మి , అనంతపురం జిల్లా కాపునాడు గౌరవాధ్యక్షులు మాసూలు రంగనాయకులు , అనంతపురం జిల్లా కాపునాడు అధ్యక్షులు తడాల నాగభూషణం అనం తపురం జిల్లా కాపునాడు ఉపాధ్యక్షులు మేకల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## కోవిడ్ వార్డులు సిద్ధం



వైద్య సేవలు అందించడానికి సిద్ధంగా ఉంచిన ఐసోలేషన్ వార్డు

అనంతపురం వైద్యం, మే 29 ప్రభాతవార్త

కరోనా పరిస్థితులను ఎదుర్కో వడానికి ప్రభుత్వ సర్వజన వైద్యశాల కోవిడ్ వార్డును సిద్ధం చేసినట్లు ప్రభుత్వ సర్వజన వైద్యశాల సూపరింటెండెంట్ కే ఎస్ ఎస్ వెంకటేశ్వర రావు, నోడల్ అధికారి డాక్టర్ రామస్వా మిలు తెలిపారు. కోవిడ్ పరీక్షలు నిర్వహించడానికి అవసరమైన పరికరాలుఅందుబాటులో ఉంచా మని వాటితో పాటు 10 వెంటిలేటర్లు, 10 ఫ్లో మీటర్స్ 15 బెడ్లు అందు బాటులో ఉన్నా యని తెలిపారు ఇప్పటివరకు జిల్లాలో కరోనా కేసులు నమోదు అవ్వలేదని సూపరింటెండెంట్ తెలిపారు.

## సారు మీరైనా న్యాయం చేయండి

అనంతపురం వైద్యం మే 29 ప్రభాతవార్త

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పనిచేస్తున్న మల్టీపర్పస్ హెల్త్ అసిస్టెంట్ల రీడిప్లైమెంట్ లో నిబంధనలను తుంగలో తొక్కి అవినీతికి తెరలేపి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు బదిలీ ప్రక్రియ చేపట్టారని కనీసం మీరైనా మాకు న్యాయం చేయాలని తీవ్ర అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న మల్టీపర్పస్ హెల్త్ అసిస్టెంట్లు జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ ను కలిసి విన్నవించి నట్లు సమాచారం. ఈ మేరకు వారు కలెక్టర్ వినతి పత్రాన్ని అందజేస్తూ పలు జిల్లాలలో జరిగిన రీ డిప్లయ్మెంట్ లో రాష్ట్రస్థాయి ఉన్నతాధికారుల ఆదేశానుసారం బదిలీ ప్రక్రియ చేపట్టారని అయితే ప్రభుత్వ జీవో కు విరుద్ధంగా అనంతపురం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు బదిలీ ప్రక్రియ చేశారని జిల్లా ఉన్నతాధికారిగా చొరవ తీసుకొని రీ కౌన్సిలింగ్ జరపాలని వారు కోరారని తెలుస్తోంది. జిల్లా కలెక్టర్ కౌన్సిలింగ్ జరిగిన తీరుపై డి ఎం అండ్ హెచ్ ఓ ను గురువారం పిలిపించి విషయం ఆరా తీసారని తెలిసింది. అయితే బాధితులు రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి రాష్ట్ర ఉన్నతాధికారుల దృష్టికి బదిలీ వ్యవహారాన్ని తీసుకువెళ్లే ఆలోచనలో ఉన్నారని విశ్వసనీయ వర్గాల సమాచారం.

## ఎట్టకేలకు విడుదలైన అధికారిక ఉత్తర్వులు

అనంతపురం వైద్యం మే 29 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ చైర్పర్సన్ గా ముంటిమడుగు కేశవరెడ్డి నియామక ఉత్తర్వులు అధికారికంగా గురువారం విడుదలయ్యాయి. ఏప్రిల్ 30వ తేదీన ప్రభుత్వం ఎడిసిసి బ్యాంక్ చైర్పర్సన్ గా ముంటి మడుగు కేశవరెడ్డి పేరును ప్రకటించినప్పటికీ అధికారిక ఉత్తర్వులు వెలబడ్డానికి సుమారు నెలరోజులు సమయం పట్టింది దీంతో తమ నాయకుడికి పార్టీ తగ్గిన గుర్తింపు ఇచ్చిందని సంతోషాన్ని వ్యక్తం చేస్తున్న తరుణంలో అధికారిక ఉత్తర్వులు ఆలస్యం కావడంతో స్థానిక నాయకత్వం ఒకింత ఆందోళనకు మాట వాస్తవం. ఏదేమైనప్పటికీ అధికారిక ఉత్తర్వులు రావడంతో మహానాడులో పాల్గొంటున్న స్థానిక టిడిపి నాయకులు విషయం తెలుసుకుని సంబరాలు చేసుకున్నారు.

# కడపలో జరిగిన మహానాడులో కూడేరు కార్యకర్తలతో మంత్రి



కూడేరు మండల తెలుగుదేశం పార్టీ నాయకులతో మంత్రి పయ్యావుల కేశవ్

కూడేరు, మే 29 ప్రభాతవార్త

కడప జిల్లాలో జరిగిన టీడీపీ మహానాడు కార్యక్రమానికి ఉరవకొండ నియోజకవర్గం కూడేరు మండలం నుండి వాహనాలలో తెలుగుదేశం పార్టీ నాయకులు భారీగా తరలి వెళ్లారు. మహానాడు కార్యక్రమంలో ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ మరియు జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి కార్యకర్తలతో కలిసి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు.

## సూపర్ స్పెషాలిటీలో మూడు రోజులు ఓపి సేవలు

అనంతపురం వైద్యం మే 29 ప్రభాతవార్తోగులకు నాణ్యమైన సేవలు అందించే ఉద్దేశంతో సూపర్ స్పెషాలిటీలో జూన్ 2వ తేదీ నుంచి వారానికి మూడు రోజులు పాటు ఓబీ సేవలు అందించినట్లు ప్రభుత్వ సర్వజన వైద్యశాల సూపరిండెంట్ కె ఎస్ ఎస్ వెంకటేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం, గురువారం శనివారాలలో న్యూరో సర్జరీ ,గ్యాస్ట్రోఎంటరాలజీ, సి టి వి ఎస్ విభాగాల ఓపీ సేవలు, కార్డియాలజీ న్యూరాలజీ యూరాలజీ ఓపి సేవలు ,మంగళవారం ,బుధవారం, శనివారం ఉంటాయి. అలాగే ప్రతి సోమవారం, బుధవారం శనివారాలలో నెఫ్రాలజీ ,ఎండ్రోక్రైనాలజీ, పీడియాట్రిక్ సర్జరీ ఓపి సేవలు అందుబాటులో ఉంటాయని కావున రోగులు ఆయా రోజులలో ఓపి సేవలు పొందాలని సూచించారు.

## ఈ నెల 3లోపు విద్యార్థులు ఆయా గురుకులాల్లో చేరాలి

అనంతపురం న్యూటౌన్, మే 29 ప్రభాతవార్త

అనంతపురం, సత్యసాయి జిల్లాల్లోని ఆంధ్రప్రదేశ్ సాంఘీక సంక్షేమ గురుకులాలు/అంబేద్కర్ గురుకులాలలో 2025-26 విద్యా సంవత్సరానికి 5వ తరగతి ప్రవేశ పరీక్ష రాసిన విద్యార్థులలో, వారు పొందిన మార్కుల, సీట్ల సంఖ్యను బట్టి అడ్మిషన్ సెలక్షన్ లిస్ట్‌ను హెడ్ ఆఫీస్ తాడేపల్లి విడుదల చేసినట్లు ఉమ్మడి జిల్లాల కోఆర్డినేటర్ కె.విజయలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు. 5వ తరగతి అడ్మిషన్ కోసం ఎంపికైన వారి సమాచారమును అప్లికేషన్ సమయంలో ఇచ్చిన మొబైల్ నెంబర్‌లకు మెసేజ్ అందించామని తెలిపారు. ఆయా గురుకులాలు ప్రిన్సిపాల్‌ను సందర్శించి, అడ్మిషన్‌కు కావాల్సిన డాక్యుమెంట్లతో 03 జూన్ 2025లోపు అడ్మిషన్‌ను కన్‌ఫర్మ్ చేసుకోవాల్సిందిగా తెలిపారు. చివరి తేది తరువాత వచ్చిన అడ్మిషన్లు పరిగణించబడవు. మెరిట్ లిస్ట్‌లో తరువాతి విద్యార్థులకు సీట్ కేటాయించబడును. అప్లికేషన్ సమయంలో తల్లిదండ్రులు స్వయంగా ఇవ్వబడిన గురుకులాలు ఆప్షన్ వరుస క్రమంలో మార్కుల ఆధారంగా సీట్లు కేటాయించారు కనుక, వేరే గురుకులంలో సీట్ ట్రాన్స్‌ఫర్‌లకు అవకాశం లేదు. ఎటువంటి సిఫార్సు లేఖలు పరిగణించబడవు అని, సీట్ల కేటాయింపు మెరిట్ ఆధారంగా జరుగును. కాబట్టి ఎటువంటి ఇతర మధ్యవర్తులను ఆశ్రయించవద్దని, ప్రతి విషయమూ పేపర్ ప్రకటన ద్వారా తెలియపరుస్తామని సాంఘీక సంక్షేమ గురుకుల విద్యాలయాలు జిల్లా సమన్వయ అధికారి కె.విజయలక్ష్మి తెలిపారు.

## మెరుగైన చికిత్స కొరకు పదివేల రూపాయలు ఆర్థిక సహాయం

**- వైఎస్ఆర్సిపి నాయకుడు దాసరి వెంకటరమణ**



ఆర్థిక సహాయం అందిస్తున్న దాసరి వెంకటరమణ

శింగనమల, మే 29 ప్రభాతవార్త

మండల పరిధిలోని గురుగుంట్ల గ్రామానికి చెందిన నారాయణ నాగలక్ష్మి కుమారుడు గత మూడు రోజుల క్రితం బుక్కరాయ సముద్రం మండలం సోములదొడ్డి గ్రామ సమీపాన యాక్సిడెంట్ గురై తీవ్ర గాయాలతో కర్నూలు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నాగార్జునను. గురువారం నాగలగుడ్డం గ్రామానికి చెందిన వైఎస్ఆర్ సీపీ నాయకుడు దాసరి వెంకటరమణ విషయం తెలుసుకొని కర్నూలు ఆసుపత్రికి వెళ్లి రూ.10 వేల ఆర్థిక సహాయం అందించాడు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తీవ్ర గాయాలైన చికిత్స పొందుతున్న నాగార్జునకు మనోధైర్యాన్ని నింపారు అనంతరం కుటుంబ సభ్యులతో మాట్లాడుతు మెరుగైన వైద్యం నిమిత్తం ఇంకా ఆర్థిక సహాయం చేయడానికి సహకరి స్తానని నాగా ర్జున తల్లిదండ్రులకు తెలిపారు ఆయన వెంట గ్రామస్తులు ఓబుళపతి ఆదినారా యణ హరి రామంజి పవన్ ఆంజనేయులు తదితరులు ఉన్నారు.

CHANGE OF NAME
I. Yendapalli Jayapaludu (old name) S/o Y.Rajasekhar residing at D.No. 8/1614. Mission compound, turakapalli Road, Gooty Town & Mandal, Anantapuramu Dist, A.P. I have changed my name from Yendapalli Jayapaludu (old name) to YENDAPALLE JAYAPALUDU (New name) heance forth my name being called as YENDAPALLE JAYAPALUDU for all purposes

## టిడిపి అధినేత సీఎం చంద్రబాబు కళ్యాణదుర్గం ఎమ్మెల్యే సురేంద్రబాబుకు ఆత్మీయ సన్మానం

### సభ్యత్వ నమోదులోనే కాదు ప్రజల అభిమానాన్ని చూరగొనడంలో అమిలినేని ఆదర్శం

కళ్యాణదుర్గం, మే 29 ప్రభాతవార్త :

తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన మహానాడు మహా కార్యక్రమంలో కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబును టిడిపి అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పసుపు కండువాతో ఆత్మీయ సన్మానం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ నిర్వహించిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో వెనకబడిన కళ్యాణదుర్గం నియోజకవర్గంలో లక్షకు పైగా సభ్యత్వ నమోదు చేయించి, రాష్ట్ర పార్టీ దృష్టిని ఆకర్షించారు. అంతేకాకుండా ఎన్నికైన నాటినుండి కళ్యాణదుర్గం నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా ఆయన చేసిన, చేస్తున్న కృషిని ప్రశంసిస్తూ ఈ ఘన సన్మానాన్ని కడప వేదికగా సాగుతున్న మహానాడు పండుగలో నిర్వహించడం నియోజకవర్గ వ్యాప్తంగా చర్చనీయాంశం అయింది. సురేంద్రబాబు ఎమ్మెల్యేగా పదవీ బాధ్యతలు స్వీకరించిన క్షణము నుండి కళ్యాణదుర్గం అభివృద్ధితో పాటు రైతాంగాన్ని ఆదుకునేందుకు జీడిపల్లి రిజర్వాయర్ నుండి కళ్యాణదుర్గంలోని 114 చెరువులకు సాగునీరు అందించే కుందుర్పి బ్రాంచ్ కెనాల్ నిర్మాణ కాంట్రాక్టర్ గానే కాకుండా బాధ్యతాయుతమైన ప్రతినిధిగా కృషి చేస్తున్న తీరుకు ప్రజలు ఎంతో నమ్మకంగా వెంట నడిచే రీతిలో సురేంద్రబాబు తీసుకున్న చర్యలు ప్రశంసనీయంగా నిలుస్తున్నాయనటంలో అతిశయోక్తి లేదు. అంతేకాదు ఉపాధి లేక ఇతర నగరాలకు వలస వెళుతున్న రైతులు రైతు కూలీలు యువత జీవనోపాదులను మెరుగుపరిచేందుకు నిరుద్యోగ నిర్మూలనకు ఆయన చేస్తున్న ఉద్యోగ కల్పన ప్రయత్నాలు ప్రజల మన్ననలను అందుకున్నాయనడంలో సందేహం లేదు. అంతే కాకుండా మహిళల జీవితాలలో వెలుగులు నింపి ఆర్థిక స్వావలంబన కల్పించేందుకు చేస్తున్న ప్రయత్నాలు కూడా నియోజకవర్గంలో ప్రశంసనీయంగా ఉన్నాయి. ఈ నేపథ్యంలో మహానాడు వేదిక లో ఎమ్మెల్యే సురేంద్ర బాబుకు జరిగిన సన్మానం పట్ల ప్రజలు ఆనందోత్సాహాలను వ్యక్తం చేస్తుండడం గమనార్హం.



సురేంద్రబాబును పసుపు శాలువాతో సన్మానిస్తున్న టిడి పి అధినేత చంద్రబాబు నాయుడు

## రైతులు వినూత్నంగా ఆలోచించి వ్యవసాయంలో సాంకేతికను అందిపుచ్చుకోవాలి జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

బుక్కరాయసముద్రం మే 29 ప్రభాతవార్త

రైతులు వినూత్నంగా ఆలోచించి వ్యవసాయంలో సాంకేతికను అందిపుచ్చుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ పేర్కొన్నారు. గురువారం బుక్కరాయసముద్రం మండల పరిదిలోని దయ్యాల కుంటపల్లి,వెంకటాపురం గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో రెడ్డిపల్లి కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి వికసిత్ కృషి సంకల్ప అభియాన్ ప్రారంభ కార్యక్రమాంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లడుతూ ఈ రోజు వికసిత కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమాన్ని ప్రారంభించుకోడం జరిగిందన్నారు.ప్రస్తుతం ఖరీఫ్ సీజన్ మొదలైందని ఖరీఫ్‌లో వేసుకున్న పంటలలో సాంకేతికత ఎలా వాడాలి,దాని నుంచి మంచి ఫలితాలు ఎలా తీసుకోవచ్చు ఎరువులు సమతుల్యంగా వాడడం,రైతుకు కావాల్సిన యాంత్రికరణ సమాచారం తదితర అంశాలపై ఈ కార్యక్రమం కింద రైతులతో శాస్త్రవేత్తలు నేరుగా సమావేశాలు ఏర్పాటు చేయాలన్నారు.

ప్రధానమంత్రి నరేంద్రమోడీ దేశంలో 700 జిల్లాలలో 2000 కంటే ఎక్కువ శాస్త్రీయ బృందాల భాగస్వామ్యం, నూతన సాంకేతికత,ప్రభుత్వ పథకాలపై సమాచారం,రైతుల అభిప్రాయిలు, ఆవిష్కరణ డాక్యుమెంటేషన్ కోసం వికసిత కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమాన్ని ఏర్పాటుచేశారన్నారు.ఈ కార్యక్రమం జూన్ 1వ వారం వరకు ఉంటుందని రోజుకు రెండు గ్రామాలలో ఈ కార్యక్రమం ఏర్పాటు చేస్తారన్నారు.ప్రైమరీ సెక్టార్ పరిదిలో వ్యవసాయ,ఉద్యాన, ఏపీసీడ్స్.తదితిర వ్యవసాయ అనుబంధ శాఖల పరిదిలో కొద్దిరోజుల కిందట ఖరీఫ్ కార్యచరణ ప్రణాళికపై సమావేశాలు ఏర్పాటుచేశామన్నారు.ఇప్పుడు వర్షం ముందస్తుగానే పడిందని మళ్లీ మధ్యలో అంతరం ఇచ్చి జూన్ వారం నుంచి వర్షం వస్తుందని ఆశిస్తున్నారు. పోయిన సారి 40శాతం ఎక్కువ పడిందని ఈ సారి 40శాతం వరకు ఇప్పటికే ఎక్కువ ఉందని వర్షం ఎక్కువగా రావడం వల్ల భూగర్భజలాలు పెరుగుతాయన్నారు.వర్షాధారం కింద పంటలు సాగుచేయడం వల్ల పంటలను నష్టపోవడం జరుగుతుందని రైతుల వినూత్నంగా ఆలోచించి పంటల సాగు చేయాలన్నారు.కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు రైతులు పాటించవలసిన మెలకువలు తెలియజేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి ఉమా మహేశ్వరమ్మ,రెడ్డిపల్లి కృషివిజ్ఞాన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త మహేశ్వరి, రెడ్డిపల్లి ప్రధాన శాస్త్రవేత్త రాజన్న, శశికళ,ఇంచార్జి జిల్లా ఉద్యాన అధికారి ఫిరోజ్ ఖాన్, ప్రకృతి వ్యవసాయం డిపిఎం లక్ష్మానాయక్, ఆత్మ పిడి మద్దిలేటి, ఎపి సీడ్స్ డిఎం సుబ్బయ్య, వెటర్నరీ ఏడి రత్నకుమార్, తహశీల్దార్ పుణ్యవతి, ఎంపిడిఓ సాల్మన్‌రాజు, ఏఓ శ్యాంసుందర్‌రెడ్డి, వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న కలెక్టర్



రైతులకు భూసార పరీక్ష పత్రాలను అందజేస్తున్న కలెక్టర్

## ప్లాస్టిక్ అమ్మకపు దుకాణాలపై దాడులు

అనంతపురం, మే 29, ప్రభాతవార్త

గురువారం నాడు అనంతపురం నగరపాలక సంస్థ వినూత్న రీతిలో ప్లాస్టిక్ అమ్మకపు దుకాణాదారుల పై రైడ్‌లు నిర్వహించడం జరిగినది. దీనికోసం అనంతపురం నగరపాలక సంస్థలోని అధికారులు 11 బృందాలుగా ఏర్పడి, ప్రతీ బృందానికి ఒక గెజిటెడ్ ఆఫీసర్ ఉండేలా ఏర్పాటు చేసుకోవడం జరిగినది. గెజిటెడ్ ఆఫీసర్ ఉండడం వలన దుకాణాదారులపై ప్లాస్టిక్ మేనేజ్మెంట్ రూల్స్ 2016 ప్రకారం విధించిన రుసుము చెల్లించనట్లయితే గెజిటెడ్ ఆఫీసర్ యొక్క సంతకము, నోటీసు, రసీదు ఈ మూడూ కలిపి అటుపోలీస్ వారికీ కానీ,ఇటు కోర్ట్ ద్వార కానీ సమన్లు జారీచేసే అవకాశం ఉండే విధంగా వ్యూహాత్మకంగా అనంతపురం నగరపాలక సంస్థ వ్యవహరించింది. గతంలో ఒకచోట రైడ్ చేసినట్లయితే వెంటనే మిగిలిన దుకాణ దారులంతా అప్రమత్తమై సదరు షాపులు మూసివేయడం గాని లేదా సింగల్ యూస్ ప్లాస్టిక్ లేకుండా గాని చూసుకునేవాళ్లు ఇప్పుడు మాత్రం దీనికి భిన్నంగా నగరపాలక సంస్థ ఒకేసారి, ఒకే సమయంలో, ఒకేసారి హోల్సేల్ షాప్‌లన్నిటిమీద దాడులు నిర్వహించడం గమనార్హం. ఈ బృందాలు చిట్ట చివరి నిమిషము వరకు కూడా ఏ షాప్ కి రైడ్ కి వెళ్తున్నాము ఏ దుకాణానికి వెళ్తున్నామనే సంగతి తెలియకుండా కమిషనర్ జాగ్రత్త పడ్డారు. 11 బృందాల్లో ఒక గెజిటెడ్ ఆఫీసర్ కానీ, డిఈ గాని, టిపిఓ గాని ఉండేలా చూసుకొని ప్రతి బృందంలో కూడా ఇద్దరు శానిటేషన్ సెక్రటరీలు, ఇద్దరు అమెనిటీస్ సెక్రటరీలు , ప్లానింగ్ సెక్రటరీలు ఉండేలాగా టీమును సిద్ధం చేశారు. అదేవిధంగా రసీదు పుస్తకాలు తీసుకోవడం అదే సమయంలో ఒక్కొక్క బృందానికి ఒక్కొక్క ట్రాక్టర్ని, ఒక సానిటరీ ఇన్స్పెక్టర్ కూడా ట్యాగ్ చేయడం గమనార్హం. ఈ ఇన్స్పెక్టర్లకు కూడా ఏ దుకాణదారు దగ్గరికి తన వెహికల్ ని తీసుకెళుతున్నారు అన్న విషయం తెలియకుండా ఒక్కరిని టవర్ క్లాక్ దగ్గర, మరొకరిని బస్టాండ్ వద్ద, మరికొందరిని గుత్తి రోడ్డు దగ్గర ఇలా ట్రాక్టర్లు ఆపుకోవడం జరిగింది. ఈ ఉదయం 11 గంటల 30 నిమిషాల సమయంలో ఈ బృందాలన్నీ నగరపాలక సంస్థ నుంచి వారు రైడు చేయబోతున్న దుకాణదారు పేరు తీసుకొని ఆ దుకాణానికి 11 గంటల 40 నిమిషాలకు చేరుకోవడం జరిగింది. 11 బృందాలు కూడా ఒకే సమయంలో అనగా 11:40 నిమిషాల సమయంలో ఈ దాడులు నిర్వర్తించారు కేవలం ఒక గంట వ్యవధిలో సుమారు 9 టన్నుల ప్లాస్టిక్ వ్యర్థాల్ని ఐదు ట్రాక్టర్ల నిండుగా సేకరించి నగరపాలక సంస్థ గోడౌన్లో దీన్ని సీజ్ చేయడం జరిగింది. ఈ 11 షాపుల నుంచి 2,45,500 రూపాయల రుసుముని వసూలు చేయడం జరిగింది. ప్లాస్టిక్ మేనేజ్మెంట్ రూల్స్ 2016 ప్రకారము ఈ దాడులు చేయడం జరిగింది. ఈ సందర్భంలో తిలక్ రోడ్డు, గాంధీ బజారు, రాజు రోడ్లు లోని హోల్ సేల్ షాపులు మహదేవ్ ట్రేడర్స్, భవాని ప్లాస్టిక్స్, మహావీర్ ప్లాస్టిక్స్ మహాలక్ష్మి ప్లాస్టిక్స్ భావాన్ని జనరల్ స్టోర్స్, రేఖ ట్రేడింగ్ కంపెనీ, చాముండి పాలిమర్స్, కేసర ప్లాస్టిక్స్, ఎస్వీఎస్ ఇండస్ట్రీస్, గంగా ట్రేడింగ్ మొదలగు 11 హోల్ సేల్ దుకాణా దారుల పైన ఈ రైడ్స్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంలో ఒక షాపు యజమాని ఈ రైట్స్ నుంచి దారి మళ్లించేందుకు నగపాలక సంస్థ సిబ్బంది పైన ఆరోపణలు చేయడం జరిగింది, షాపులో ఆడవారు ఉన్నారు, అయిన దుకాణంపై దాడి చేసారు, దాన్ని దృష్టిలో ఉంచుకొని విధులకు ఆటంకం కలిగించిన ఆ షాప్ యజమానిపై ఒకటో టౌన్ పోలీస్ స్టేషన్ నందు పురపాలక సంఘం సిబ్బంది ఎఫ్ఐఆర్ నమోదు చేయించడం జరిగింది. ఈసారి నగరపాలక సంస్థ ప్లాస్టిక్ అమ్మకం దారుల పైన కఠినంగా వ్యవహరించిందని చెప్పాలి. వ్యూహాత్మకమైన ప్రణాళికతోటి తూతూ మంత్రంగా కాకుండా కచ్చితంగా ఫలితం వచ్చే దిశగా నగరపాలక సంస్థ ప్రయత్నం చేసిందని చెప్పక తప్పదు. ఈ క్రమంలో మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ గౌరవ జిల్లా కలెక్టర్ గారి ఆదేశాల మేరకు, అదే విధంగా పట్టణంలో నెలకొన్న పారిశుధ్యానికి సంబంధించిన ఇబ్బందులు, అలాగే పట్టణ కాలువల్లో పేరుకు పోతున్న ప్లాస్టిక్ వ్యర్థాలను దృష్టిలో ఉంచుకొని, ప్రజారోగ్యం దృష్ట్యా ఈ దాడులు నిర్వర్తించినట్లు చెప్పుకొచ్చారు. అంతేకాకుండా ఈ దాడులు ఇకపైన కూడా కొనసాగుతాయని అమ్మకూడని ప్లాస్టిక్‌ని షాపు ఓనర్స్ అమ్మినట్లయితే తప్పనిసరిగా చర్యలు ఉంటాయని, రెండోసారి పట్టుబడినట్లయితే 50 వేల రూపాయలు రుసుముతోపాటు షాపును కూడా క్లోజ్ చేయించడానికి కోర్టులకు పంపించడం జరుగుతుందని తెలియజేశారు. ఇది ఏ ఒక్క వ్యాపారస్తుడు గాని, దుకాణదారులు గాని ఇబ్బంది పెట్టే కార్యక్రమం కాదు, కేవలం ప్లాస్టిక్ వినియోగం వలన ప్లాస్టిక్‌ని అమ్మడం వలన ప్రజలు దాన్ని వినియోగించి డ్రైన్స్ అన్ని చౌక్ అయిపోయి అనంతపురం పట్టణంలో ప్రజల ఆరోగ్యం గానీ అదే విధంగా డ్రైనేజ్ సిస్టం పూర్తిగా దెబ్బతిన్న క్రమంలో ఈ దాడులను నిర్వర్తించామని తెలిపారు. అంతేకాకుండా ప్రతి ఒక్కరు కూడా ప్రత్యామ్నాయ పద్ధతులు ప్లాస్టిక్ ప్రత్యామ్నాయం ఏదైతే ఉందో గుడ్డ సంచులు, గాని జ్యూట్ , క్లాత్ బాక్స్ గాని వినియోగించుకోవాలని ఆయన కోరారు. ప్రస్తుతం ప్లాస్టిక్ సేల్ చేస్తున్న దుకాణదారులందరూ కూడా ఖచ్చితంగా ప్లాస్టిక్ కి ఆల్టర్నేటివ్స్ పెట్టి వాటిని అమ్మకాలు కొనసాగించేలాగా చేయమని ఇంతకు పూర్వమే వారికి మీటింగ్లు పెట్టి మరి చెప్పడం జరిగిందని, అంతేకాకుండా ప్రజలకు దుకాణదారులకు బహిరంగ నోటీసులు జారీ చేయడం జరిగిందని పట్టణంలో ఉన్న 56 ప్లాస్టిక్ విక్రయదారుల కు ఒక్కొక్కరికి వ్యక్తిగతమైన నోటీసులు కూడా పంపించడం జరిగింది అని చెప్పారు. అన్ని పద్ధతులు అన్ని అవగాహన కార్యక్రమాలు పూర్తి చేసిన పిదప మాత్రమే ఈ ప్లాస్టిక్ అమ్మకపు దారులు పైన రైడ్స్ చేయడం జరిగిందని చెప్పారు, పట్టణంలో ఉన్న 56 షాపులు వాళ్ళు దయచేసి దీనిని గమనించి ఇకపైన ప్రజారోగ్యం పెంపొందించేలాగా చర్యలు తీసుకోమని ఆయన కోరారు ఈ 11 హోల్సేల్ షాప్స్ పైన రైడ్స్ చేస్తున్న క్రమంలో ఎక్కడ నుంచి కూడా ఇటు కమిషనర్ గారికి, గాని జిల్లా అడ్మినిస్ట్రేషన్కి కానీ, ఏ పార్టీ నుండి గాని, రాజకీయ నేతల నుంచి ఎటువంటి వొత్తిడి లేకపోవడం గమనార్హం. దీని అర్థం ఏంటంటే సింగిల్ యూజ్ ప్లాస్టిక్ సంబంధించి నిషేధించే అంశాల్లో రాజకీయ నాయకులు కూడా ఈ అంశానికి బాగా మద్దతు చేస్తూ ముందుకు వస్తున్నారు అన్న విషయాన్ని స్పష్టం చేస్తుంది



దుకాణాలను తనిఖీ చేస్తున్న కమిషనర్



దాడుల్లో స్వాధీనం చేసుకున్న ప్లాస్టిక్ వస్తువులు

## ఆయుష్మాన్ భారత్ యోజన జిల్లాలో పటిష్టంగా అమలు చేయాలి

### జిల్లా వైద్యశాఖ అధికారి ఆధ్వర్యంలో వారం వారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వైద్యులకు, మెడికల్ సిబ్బందికి జిల్లా వైద్య సేవపై పలు అంశాలపై సమీక్షించాలి.జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్

సత్య సాయి జిల్లా వైద్యము మే 29 ప్రభాతవార్త:

పిఎంజెఎవై స్కీమ్ (ఆయుష్మాన్ భారత్ యోజన) జిల్లాలో పటిష్టంగా అమలు చేయాలి అని ప్రజల నుండి ఎలాంటి ఫిర్యాదులు రాకుండా చూసుకోవాలని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ అధికారులను ఆదేశించారు. గురువారం స్థానిక కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నందు డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ జిల్లా అమలు యూనిట్ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ వైద్య సేవ కోఆర్డినేటర్ శ్రీదేవి, జిల్లా వైద్య శాఖ అధికారి ఫిరోజ్ బేగం, హిందూపురం ఆసుపత్రి డి సి హెచ్ ఓ మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వైద్యశాఖ అధికారి ఆధ్వర్యంలో వారం వారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వైద్యులకు, మెడికల్ సిబ్బందికి జిల్లా వైద్య సేవపై పలు అంశాలపై సమీక్షించాలి కోవాలని అటువంటి నివేదికలు నాకు అందజేయాలని ఆదేశించారు. ఈ పథకం వలన కార్మికులకు సామాజిక భద్రత కల్పించడం, వారి ఆరోగ్య ప్రయోజనాలు మరియు వైద్య సంరక్షణను నిర్ధారించడం ప్రభుత్వం ప్రాధాన్యతగా భావి స్తోంది. ఇది మరింత ఉత్పాదక శ్రామిక శక్తికి, విక్షిత్ భారత్‌ఖి దిశగా పనిచేయడానికి దారితీస్తుంది. హిందూపూర్ పట్టణంలో బాలాజీ ఆసుపత్రి, స్పందన ఆస్పత్రి, రాఘవేంద్ర, తేజ ఆసుపత్రుల పీఎంజేవై సేవలపై, సమీక్షించారు, కదిరి ప్రభుత్వ ఆసుపత్రి నందు వైద్య సేవలపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

## చివరి రోజు మహానాడు కార్యక్రమంలో టిడిపి అధినేత చంద్రబాబు, యువనేత లోకేష్ తో కలిసి ఉమ్మడి అనంతపురం జిల్లా నేతల ఆనంద హేళ











## పసుపు పండుగకు కదిలిన దగ్గుపాటి సైన్యం

### - మహానాడులో మహాజన ప్రభంజనం - ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటప్రసాద్

అనంతపురం కలెక్టరేట్, మే 29 ప్రభాతవార్త

కడప వేదికగా గురువారం జరుగుతున్న బహిరంగ సభలో ఒక మహా ప్రభంజనం కనిపించిందని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటప్రసాద్ అన్నారు. మహానాడు చివరి రోజు బహిరంగసభకు అనంతపురం అర్బన్ నియోజకవర్గం నుండి ఆయన భారీ కాన్వాయ్‌తో వెళ్లారు. నగరంలోని శివకోటి ఆలయం వద్ద వందలాది బస్సులు, ఇతర వాహనాల్లో కార్యకర్తలు మహానాడుకు పయనమయ్యారు. ఈ కాన్వాయిని ఎమ్మెల్యే దగ్గుపాటి స్వయంగా జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఆయన కార్యకర్తలు ప్రయాణిస్తున్న బస్సుకు రథసారథిగా మారారు. బస్సు నడుపుతూ మహానాడుకు ముందుకు కదిలారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ గతంలో ఎప్పుడూ లేనివిధంగా ఈసారి మహానాడు కార్యక్రమం భారీ స్థాయిలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేష్ సారథ్యంలో ఈ మహానాడు జరుగుతోందన్నారు. కోటి సభ్యత్వాలతో పార్టీ ఎంత బలంగా వుందో ఆయన దేశంలో అందరికీ చాటి చెప్పారన్నారు. అనంతపురం అర్బన్ నియోజకవర్గం లో కూడా 45 రోజుల్లో 75 వేల పైచిలుకు సభ్యత్వాలతో రికార్డు సృష్టించామన్నారు. కడపలో 5 లక్షల మందికి తగ్గకుండా ఈరోజు బహిరంగ సభ హాజరయ్యారన్నారు. మార్గమధ్యలో కార్యకర్తలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా భోజన సౌకర్యం, ఇతర వాటిని ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఖచ్చితంగా ఈ మహా నాడుతో వైసిపి పునాదులు కదులుతున్నాయని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ వ్యాఖ్యానించారు.



బస్సు నడుపుతున్న ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్



బయలు దేరుతున్న బస్సులు

## వచ్చే ఎన్నికల్లో కడపలో వైసిపి అడ్రస్ గల్లంతవుతుంది

### - ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

అనంతపురం కలెక్టరేట్, మే 29 ప్రభాతవార్త

వచ్చే ఎన్నికల్లో కడప జిల్లాలో వైసిపి అడ్రస్ గల్లంతవుతుందని అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. జగన్‌రెడ్డి తన ఇలాఖాగా చెప్పుకునే కడప జిల్లాలో నిర్వహించిన మహానాడు గ్రాండ్ సక్సెస్ అయిందన్నారు. చివరి రోజు జరిగిన బహిరంగసభకు ఆయన అనంతపురం నియోజకవర్గం నుండి భారీ వాహన ర్యాలీతో వేలాదిమంది కార్యకర్తలతో తరలి వెళ్లారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి కడప జిల్లాలో మహానాడు జరగలేదని, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో తొలిసారి జరిగిందన్నారు. మహానాడు కడపలో నిర్వహించాలన్న రోజు నుండి మొత్తం నారా లోకేష్ ముందుండి నడిపించారన్నారు. మహానాడు వేదికగా తెలుగుదేశం పార్టీ సత్తా ఏంటన్నది మొత్తం రాష్ట్రమే కాకుండా దేశంలో అన్ని రాజకీయ పార్టీలు చూశాయన్నారు. గత ఎన్నికల్లో కడప జిల్లాలో 7 సీట్లు తెలుగుదేశం పార్టీ గెలుచుకుందని, ఈసారి 10కి 10 గెలవడమే కాకుండా రాయలసీమలో 54 స్థానాల్లో విజయం సాధించిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకుడు ఆధ్వర్యంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో నడుస్తోందని భవిష్యత్‌లో చేపట్టబోయే కార్యక్రమాల గురించి కూడా కడప వేదికగా చెప్పారన్నారు. ముఖ్యంగా రాయల సీమలో ప్రాజెక్టులు, స్టీల్ ప్లాంట్, ఇతర వాటికి గురించి ముఖ్య మంత్రి కీలక ప్రకటనలు చేశారన్నారు. ఇటు నారా లోకేష్ ఇది నా తెలుగు కుటుంబం పేరుతో ప్రకటించిన ఆరు శాసనాల గురించి ఇప్పటికే రాష్ట్ర ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. మహానాడును ఇంత పెద్దఎత్తున విజయవంతం చేసేందుకు వచ్చిన ప్రతి కార్యకర్తకు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కృతజ్ఞతలు తెలియచేశారు.



కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే దగ్గుపాటి

## మీడియా అక్రిడిటేషన్ కార్డుల కాలపరిమితి మరో మూడు నెలలపాటు పొడిగింపు

### - జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

అనంతపురం కలెక్టరేట్, మే 29 ప్రభాతవార్త

జిల్లాలోని జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డుల కాలపరిమితిని మరో మూడు నెలలపాటు పొడిగించడం జరిగిందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ మేరకు సమాచార మరియు పౌర సంబంధాల శాఖ డైరెక్టర్ నుండి నేడు జిల్లాకు సమాచారం అందిందన్నారు. ఈ నిర్ణయం మేరకు అక్రిడిటేషన్ కార్డుల కాలపరిమితిని జూన్ 1వ తేదీ నుండి ఆగస్టు 31వ తేదీ వరకు పొడిగించడం జరిగిందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.